PRGI NO: TGTEL/25/A2356

మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

ఆదివారం 01-02-2026 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 152 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

# హార్వర్డ్ వర్సిటీలో సిఎం రేవంత్ శిక్షణ



## వారం రోజుల సర్టిఫికెట్ కోర్సు పూర్తి

హైదరాబాద్,జనవరి 30(ఆర్ఎన్ఎ): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలో ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ యూనివర్సిటీలోని కెన్నెడీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌లోఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. లీడర్ షిప్ అనే కోర్సును పూర్తిచేసి సంబంధిత ధ్రువీకరణ పత్రాన్ని పొందారు. జనవరి 25న ఈ కోర్సు ప్రారంభమవగా జనవరి 30 వరకు అంటే వారం రోజుల పాటు నిర్వహించారు. ఈ కోర్సులో సీఎం రేవంత్‌తో పాటు 62 మంది కోహోర్ట్ విద్యార్థులు కూడా పాల్గొన్నారు. దాదాపు 20కి పైగా దేశాల నుంచి ప్రతినిధులు ఇందులో భాగస్వాములయ్యారు. అమెరికాలోని కేంబ్రిడ్జ్‌లో మైనస్ 24 డిగ్రీల తీవ్ర చలిలోనూ రేవంత్ రెడ్డి ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తరగతులకు హాజరయ్యారు. కేస్ స్టడీలు, గ్రూప్ డిస్కషన్లు, కన్సల్టేటివ్ వర్క్‌లతో కూడిన ఇంటెన్సివ్ ప్రోగ్రామ్‌లో భాగంగా అధికారం, నాయకత్వం, సంఘర్షణలు, అనిశ్చితి వంటి అంశాలపై శిక్షణ పొందారు. ప్రోగ్రామ్ ముగిసిన సందర్భంగా హార్వర్డ్ అధ్యాపకులు రేవంత్ రెడ్డితో పాటు మిగిలిన 62 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అయితే భారతదేశ చరిత్రలో అధికారంలో ఉండగానే హార్వర్డ్ నుంచి ఈ రకమైన సర్టిఫికెట్ పొందిన తొలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి రికార్డ్ సృష్టించారు.




# ఆర్థికమంత్రిగా నిర్మలమ్మ రికార్డు

## వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ సమర్పణ

## అత్యధికసార్లు ప్రవేశ పెట్టిన మహిళా మంత్రిగా ఘనత



నిర్మలా సీతారామన్ ఆర్థికమంత్రిగా చరిత్ర సృష్టించేందుకు సిద్ధమయ్యారు. ఫిబ్రవరి 1న ఆమె పార్లమెంటులో బడ్జెడెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ వరుసగా ప్రవేశపెట్టనున్న 9వ బడ్జెట్ ఇది. పార్లమెంటులో 9 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన రికార్డు మాజీ మంత్రి పి.చిదంబరం సొంతం. 1996లో అప్పటి ప్రధాని హెచ్‌డీ దేవగౌడ సారథ్యంలో మంత్రి చిదంబరం తొలిసారిగా బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఆ తరువాత 1997లో రెండోసారి, 2004-08 మధ్య కాలంలో వరుసగా ఐదు సార్లు, 2013, 2014ల్లో మరో రెండు సార్లు ఆయన బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇక లోక్‌సభలో అత్యంత సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం చేసిన మంత్రిగా నిర్మలా సీతారామన్ ఇప్పటికే అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. భారత్‌కు సంబంధించిన తొలి బడ్జెట్‌ను 1860లో అప్పటి ఆర్థిక మంత్రి జేమ్స్ విల్సన్ ప్రవేశపెట్టారు. భారత మండలి సభ్యుడిగా ఆయన ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారు. 1857 సిపాయి తిరుగుబాటు అనంతరం,

పేజి 2లో ▶

# ఆటిజం చికిత్సలో స్టెమ్‌సెల్స్ థెరపీ వాడొద్దు!: సుప్రీంకోర్టు



ఆటిజం క్లినికల్ చికిత్సకు సంబంధించి సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దీని చికిత్సలో మూలకణ థెరపీ ని ఉపయోగించడం అనైతికమని, దీన్ని కొనసాగించడం ఉల్లంఘనే అవుతుందని పేర్కొంది. ఆమోదిత, వైద్య పర్యవేక్షణలో చేసే క్లినికల్ ట్రయల్స్ (జశ్రీఱఅఱషaశ్రీ ్‌తీఱaశ్రీం) కోసం మాత్రమే ఈ థెరపీని అనుమతించాలని స్పష్టం చేసింది. స్టెమ్ సెల్స్ థెరపీతో ఆటిజం నయమవుతుందని విపరీతంగా ప్రచారం జరుగుతోందని పేర్కొంటూ ముంబయికి చెందిన ఓ స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా ఈ చికిత్స ప్రభావంతమైందని నిరూపించేందుకు తగిన శాస్త్రీయ

2లో

# ప్రభుత్వం చేసే మంచిని చేరవేయండి

## దుష్ప్రచారాలను అంతే స్థాయిలో తిప్పికొట్టండి

## పార్టీ శ్రేణులకు లోకేశ్ పిలుపు



ప్రభుత్వం చేస్తున్న ప్రతి మంచి పనినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు.టీడీపీ 11వ బ్యాచ్ క్యాడర్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న నేతలకు ముఖ్యమైన సూచనలు చేశారు. ఎన్ని ఇబ్బందులు, కష్టాలు ఎదురైనా ఓర్పుతో, ఐక్యంగా దుష్ప్రచారాలను ఎదుర్కోవాలని సూచించారు. అభివృద్ధిపైనే కాదు, దుష్ప్రచారాల రాజకీయాన్ని కూడా ఎదుర్కోవాలని చెప్పారు. 2014 -19 మధ్య టీడీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసినా.. వాటిని ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడంలో వెనుకబడ్డామని, అదే ఓటమికి ప్రధాన కారణమని ఆయన విశ్లేషించారు. డోర్ టూ డోర్ క్యాంపెయిన్‌లతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. కూటమి నాయకుల మధ్య సఖ్యత చాలా ముఖ్యమని లోకేశ్ పేర్కొన్నారు. కూటమిని చీల్చేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నా, కూటమిని విడదీయడం ఎవరి తరం కాదని స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో కూటమి నేతలందరినీ కలుపుకొని కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ నేతలు ఎవరూ అలగవద్దని... సమస్యలను కూర్చొని చర్చించుకుందామని సూచించారు.

పేజి 2లో ▶

# కేసీఆర్‌కు మరో నోటీసు ఇవ్వాలని సిట్ నిర్ణయం



హైదరాబాద్: సంచలనం సృష్టించిన ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. విచారణకు హాజరు కావాలని మాజీ సీఎం కేసీఆర్‌కు సిట్ 160 సీఆర్పీసీ కింద మరోసారి నోటీస్ ఇవ్వాలని సిట్ నిర్ణయించింది. ఎల్లుండి మధ్యాహ్నం 3గంటలకు నందినగర్‌లోని నివాసంలో విచారణ చేయనున్నట్లు సమాచారం.విచారణకు రావాలని గురువారమే సిట్ నోటీసు ఇవ్వగా.. కేసీఆర్ వెంటనే స్పందించారు. మున్సిపల్ ఎన్నికల్లో తలమునకలై ఉన్నందున మరో తేదీ ఇవ్వాలని కోరారు. అందుకు సిట్ సుముఖత వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ఇవాళ రెండో విడత నోటీసు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసింది. తనను ఎర్రవల్లిలోనే విచారించాలన్న కేసీఆర్ విజ్ఞప్తిని సిట్ తిరస్కరించింది. కేసీఆర్ విజ్ఞప్తిపై సిట్ అధికారులు న్యాయసలహా తీసుకున్నారు. నందినగర్‌లోని ఆయన నివాసంలోనే విచారించాలని సిట్ అధికారులు నిర్ణయించినట్లు సమాచారం.

# జంతువుల కొవ్వులు లేవని ఎక్కడా నిర్ధరణ కాలేదు: తితిదే ఛైర్మన్ బీఆర్‌నాయుడు



తిరుమల: గత ప్రభుత్వ హయాంలో శ్రీవారి లడ్డూల తయారీలో ప్రాణాలు తీసే రసాయనాలు వాడారని, కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేశారని తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే) ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. నెయ్యిలో నూటికి నూరు శాతం కల్తీ జరిగిందన్నారు. నివేదికలో జంతువుల కొవ్వులు లేవని ఎక్కడా నిర్ధరణ కాలేదని చెప్పారు.

# ఐపిఎస్ అధికారిపై ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు

క్షమాపణలు చెప్పాలని అధికారుల సంఘం డిమాండ్

బేషరతుగా క్షమాపణలు చెప్పిన కౌశిక్ రెడ్డి




2లో

# 4 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి

80శాతం స్థానికులకే ఉద్యోగాలు

జేఎన్‌టీయూలో విద్యార్థులతో లోకేశ్ ముఖాముఖి



2లో

# నదీ జలాల వివాదాలపై కేంద్ర జలశక్తిశాఖ సమావేశం



దిల్లీ: తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల వివాదాలపై ఏర్పాటైన కమిటీ.. కేంద్ర జలసంఘం కార్యాలయంలో సమావేశమైంది. నీటి వివాదాలపై ఈనెల 2న కేంద్ర జలశక్తిశాఖ కమిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. జలసంఘం ఛైర్మన్? అధ్యక్షతన జరుగుతున్న సమావేశానికి సీడబ్ల్యూసీ అధికారులు, కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ, ఎన్‌డబ్ల్యూడీఏ ఛైర్మన్లు, కేంద్ర జలసంఘం చీఫ్ ఇంజినీర్, తెలుగు రాష్ట్రాల అధికారులు హాజరయ్యారు. నీటి పంపకాలు, సమస్యలు, వివాదాలపై అధికారుల కమిటీ తొలిసారి భేటీ అయ్యింది.

# వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ చేస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి..

– ఆధునిక యాంత్రీకరణ పద్ధతిలో వ్యవసాయం చేయాలి




ఆధునిక యాంత్రీకరణ పద్ధతిలో వ్యవసాయం సాగు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి తెలిపారు. కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం రైతులకు రాయితీపై వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రైతులు పాత పద్ధతిలో వ్యవసాయం చేస్తూ ఇబ్బందులు పడకుండా, ఆధునిక పద్ధతులు ఉపయోగించుకోవాలన్నారు. ప్రభుత్వం రైతులకు రాయితీపై యంత్ర పరికరాలు అందిస్తుందని, ఈ పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు ఆర్గానిక్ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలన్నారు. రసాయనిక ఎరువులు తక్కువగా వాడుకొని పంటలు పండించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.. ఈ సందర్భంగా రైతులకు రోటవేటర్లు 12, విత్తన సాగు యంత్రాలు 16, పెట్రోల్ పంపులు 2, కల్టివేటర్ 1 రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో తాడువాయి ఏవో నరసింహులు, ఏఈవోలు రమ్య, అశోక్, రైతులు పాల్గొన్నారు.

# బిజెపి బలపరిచిన 12వ వార్డ్ అభ్యర్థి సుజాత శివశంకర్ నామినేషన్ వేయడం జరిగింది




ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని బీజేపీ పార్టీ తరపున 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గా సుజాత శివశంకర్ సొంత మ్యానిఫెస్టో తో మున్సిపల్ ఎన్నికల బరిలోకి దిగుతున్నారు అందోల్ ఒ జోగిపేట లో గంత కొంత కాలంగా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ మంచి గుర్తింపు పొందారు బీజేపీ పార్టీ మరొక సారి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు బిజెపి పార్టీ నుండి నామినేషన్ వేయడానికి కార్యకర్తలు జై శ్రీరామ్ అంటూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు 12వ వార్డ్ లోని ప్రజలు 12వ వార్డులో ఉన్న రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు శ్రీరామచంద్రమూర్తి ఆశీస్సులు సుజాత శివశంకర్ పై ఎల్లప్పుడూ ఉంటాయని ప్రజలు ఆ దేవున్ని ప్రార్థిస్తున్నారు

# 20 వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి ఎస్. కృష్ణారెడ్డి



ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికలు ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీకి రసవత్తరంగా మారాయని చెప్పవచ్చు. మున్సిపల్ ఎన్నికల్లో కోసం ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన ఆశవాహూలకు రిజర్వేషన్ల రూపంలో నిరాశ ఎదురయింది. ఏది ఏమైనా ఎన్నికల ఉన్నతాధికారి ఆదేశాల ప్రకారం ఎన్నికలు జరిగి తీరాల్సిందే.. ఈ నేపథ్యంలో భాగంగా 28న ఎన్నికల షెడ్యూల్ విడుదల చేస్తూ ఎన్నికల కోడ్ అమలులోకి తెచ్చారు. చేసేదేమీ లేక బరిలో నిల్చడానికి సిద్ధంగా ఉన్న ఆయా పార్టీల, స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచేందుకు ఏ ఏ పత్రాలు కావాలో ఆ పనిలో నిమగ్నమయ్యారు. నామినేషన్లు సమర్పించడానికి సమయం మాత్రం రెండు రోజులు మాత్రమే.. ఇలాంటి ఉత్కంఠ పోరులో సైతం.. తగ్గేది లేదంటూ అభ్యర్థులు వారి ధీమాను వ్యక్తం చేశారు. ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 20వ వార్డ్ కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థిగా సీనియర్ న్యాయవాది, మాజీ సర్పంచ్, కృష్ణారెడ్డికి మంత్రి దామోదర రాజనర్సింహ బీఫామ్ కేటాయించారు. దీంతో ఆయన శుక్రవారం నామినేషన్ పత్రాలతో మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించి తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధి చేసే నాయకుల వైపు మొగ్గుచూపి వారిని గెలిపించాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు న్యాయం చేయాలని దృడ సంకల్పంతో ఉందని.. అదే బాటలో మనం కూడా పనిచేసే అటు పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరుతో పాటు ఇటు వార్డు అభివృద్ధికి,ప్రజలకు మంచి పాలన మనం అందించాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ఆటిజం చికిత్సలో స్టెమ్‌సెల్స్ థెరపీ వాడొద్దు!: సుప్రీంకోర్టు

మొదటి పేజీ తరువాయి


థెరపీల్లో ఉపయోగించే స్టెమ్ సెల్స్‌ను డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం 1940లో 'డ్రగ్స్'గా పేర్కొన్నంత మాత్రాన చికిత్సలో దీన్ని ఉపయోగించలేమని పేర్కొంది.
రోగులు, సంరక్షకులు చికిత్స ప్రయోజనాలు ఆశిస్తుంటారని.. ఇటువంటి నేపథ్యంలో దీన్ని ఉపయోగించడం అనైతికం, వైద్య నిబంధనల ఉల్లంఘనే అవుతుందని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఇప్పటికే ఈ తరహా చికిత్స తీసుకుంటున్న రోగులకు విషయానికొస్తే.. వాణిజ్య ప్రయత్నంగా వీటిని కొనసాగించలేమని స్పష్టం చేసింది. అయితే, వీరిని క్లినికల్ ట్రయల్స్ చేస్తున్న కేంద్రాలకు తరలించేంత వరకు ఎయిమ్స్ అధికారులతో సంప్రదించి ఉత్తమ పరిష్కార మార్గాలు చూపాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖను ఆదేశించింది.

# ఆర్థికమంత్రిగా నిర్మలమ్మ రికార్డు

మొదటి పేజీ తరువాయి

భారత ఆర్థిక వ్యవస్థలో సంస్కరణల పేరిట వలసపాలకులు ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారు. ఇక స్వాతంత్ర్యానంతరం, 1947 నవంబర్ 26న భారత దేశ ఆర్థిక మంత్రి ఆర్‌కే షణ్ముఖం చెట్టి తొలి బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అత్యధిక సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన రికార్డును మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ సొంతం చేసుకున్నారు. మొత్తం 10 బడ్జెట్‌లను ఆయన పార్లమెంటు ముందుకు తెచ్చారు. 1959–64 మధ్యకాలంలో ఆర్థిక మంత్రిగా ఆరు సార్లు, ఆ తరువాత 1967–1969 మధ్య మరో నాలుగు సార్లు ప్రవేశపెట్టారు. ఇక ప్రణబ్ ముఖర్జీ కూడా వివిధ సందర్భాల్లో మొత్తం 8 బడ్జెట్‌లను ప్రవేశపెట్టారు. 1982–84 మధ్యకాలంలో వరుసగా మూడు సార్లు, ఆ తరువాత 2009–12 మధ్య వరుసగా ఐదు సార్లు బడ్జెట్‌ను తీసుకొచ్చారు. ఇక మాజీ ప్రధాని మన్మోహన్
సింగ్ వరుసగా ఐదు సార్లు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.
ఇప్పుడు తొమ్మిదోసారి నిర్మలమ్మ బడ్జెట్‌తో ముందుకు రానున్నరు. ఈ మూడేళ్లు ఆమె ఆర్థికమంత్రిగా
కొనసాగితే రికార్డు సృష్టించడం ఖాయం.

# భవిష్యత్ భారత్ ఎలా ఉంటుందో.. విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి: సీఎం చంద్రబాబు



కుప్పం పట్టణం: భవిష్యత్ భారతదేశం ఎలా ఉండబోతోందనే అంశంపై విద్యార్థులు కూడా అవగాహన పెంచుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. చిత్తూరు జిల్లా గుడుపల్లి మండలంలో అగస్త్య విద్యాచల్ అకాడమీ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన టీచర్ల ట్రైనింగ్ సెంటర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. రూ.3 కోట్ల వ్యయంతో 11 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఏడాదికి 5 వేల మంది టీచర్లు, స్కూల్ లీడర్లను తీర్చిదిద్దేలా శిక్షణ ఇవ్వనున్నట్టు ఆగస్త్య విద్యాచల్ అకాడమీ ప్రతినిధులు తెలిపారు. అనంతరం అకాడమీ ప్రాగంణంలోనే లెర్నర్స్ అకామిడేషన్ ఫెసిలిటీ సెంటర్‌కు చంద్రబాబు శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా ఆగస్త్య అకాడమీ ఆడిటోరియంలో విద్యార్థులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. "ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిణామాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలి. అలా అందిపుచ్చుకోవడం వల్లే ఐటీ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వాళ్లు విస్తరించారు. అప్పట్లో ఐటీని ప్రమోట్ చేశాను.. ఇప్పుడు ఏఐ గురించి అందరూ ఆలోచన చేయాలని చెబుతున్నా. విద్యార్థులు ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలి.. భవిష్యత్ మనదే. రాబోయే రోజుల్లో మరిన్ని కొత్త ఆవిష్కరణలు వస్తాయి. కొత్త ఆవిష్కరణలకు, స్టార్టప్ కంపెనీలకు అవకాశాలు దక్కేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పెట్టాం. డ్రోన్, స్పేస్ సిటీ వంటి వాటితో ఏపీని అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు.. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను గమనించాలి. విద్యుత్ రంగంలో మార్పులు వస్తున్నాయి.. అందుకే విద్యుత్ కొనుగోలు ఛార్జీలు తగ్గించగలిగాం. టెక్నాలజీ అందిపుచ్చుకుంటే విద్యుత్ ఛార్జీలను తగ్గించవచ్చు. కుప్పంను ప్రయోగశాలగా చూస్తా.. ఇక్కడికి అన్ని రకాల టెక్నాలజీలు తెస్తున్నాం. హంద్రీ–నీవా ద్వారా కుప్పం వరకు నీళ్లు తెచ్చాం.. నీటి భద్రత కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. నీటి సంరక్షణ విషయంలో ఆగస్త్య అకాడమీ ప్రతినిధులు వినూత్నంగా ఆలోచన చేయాలి. నీటి సంరక్షణ, నీటి సద్వినియోగం విషయంలో కుప్పంలో పైలెట్ ప్రాజెక్టు చేపడదాం" అని చంద్రబాబు తెలిపారు.

# రామకృష్ణ తీర్థ ముక్కోటికి ఏర్పాట్లు పూర్తి.. మార్గదర్శకాలు జారీ చేసిన తితిదే



తిరుమల: తిరుమలలో ఫిబ్రవరి 1న జరగనున్న శ్రీరామకృష్ణ తీర్థ ముక్కోటికి విచ్చే భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ తీర్థానికి ఆదివారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే యాత్రికులను అనుమతించనున్నారు. ఉదయం 7 గంటలకు శ్రీవారి ఆలయ అర్చకులు మంగళవాయిద్యాలతో ఆలయ మాడ వీధుల గుండా పూలు, పండ్లు, స్వామివారి ప్రసాదాలు తదితర పూజా సామగ్రిని శ్రీరామకృష్ణ తీర్థానికి తీసుకెళతారు. అక్కడున్న శ్రీరామచంద్రమూర్తి, శ్రీకృష్ణుని విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పిస్తారు. భక్తులకు ప్రసాద వితరణ చేస్తారు.

## భక్తులకు మార్గదర్శకాలు..

12 ఏళ్ల వయస్సులోపు ఉన్న చిన్న పిల్లలు, అధికబరువు, ఆస్తమా, గుండె సంబంధిత సమస్యలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి అటవీ మార్గంలో ఈ తీర్థానికి నడిచి వెళ్లడానికి అనుమతి లేదు.
పాపవినాశనం వద్ద భక్తులను మెడికల్ స్క్రీనింగ్ చేసిన తర్వాతే తీర్థానికి అనుమతిస్తారు.
భక్తులకు అత్యవసర వైద్యం అందించేందుకు ఈ మార్గంలో రెండు అంబులెన్సులు, 4 మెడికల్ క్యాంపుల ఏర్పాటు.
భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఏపీఎస్ఆర్టీసీ 40 బస్సులను ఏర్పాటు చేస్తోంది.
ఈ తీర్థానికి వెళ్లే యాత్రికులకు తితిదే అన్నప్రసాద విభాగం ఆధ్వర్యంలో మంచినీరు, మజ్జిగ, పాలు, కాఫీ, పొంగళి, ఉప్మా, సాంబారన్నం, పెరుగన్నం పంపిణీ చేస్తారు.

# ప్రభుత్వం చేపే మంచిని చేరవేయండి

మొదటి పేజీ తరువాయి

తప్పుడు ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. మరోవైపు కాకినాడలో పర్యటించిన మంత్రి లోకేశ్.. జేఎన్టీయూ విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. 'హలో లోకేశ్' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు.. లోకేశ్ ఆసక్తికర సమాధానాలు ఇచ్చారు. 'మీరెప్పుడైనా క్లాస్‌లకు బంక్ కొట్టారా?' అని విద్యార్థులు అడగ్గా.. లోకేశ్ నవ్వుతూ 'తాను ఎప్పుడూ బంక్ కొట్టలేదు' అని సమాధానమిచ్చారు. తన ఎంబీఏ చదువులో 90? అటెండెన్స్ ఉందని, తన భార్య బ్రాహ్మణికి 100? అటెండెన్స్ ఉందని ఆయన చెప్పారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా సంభాషించి, వారి సందేహాలను తీర్చారు మంత్రి లోకేశ్.

# 4 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి

మొదటి పేజీ తరువాయి

4 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని.. అందులో 80 శాతం స్థానికులకే ఇస్తామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసి, మందులు అందుబాటులో తెచ్చామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల తలెత్తుతున్న ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయని, త్వరలో పరిష్కారం చేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. కాకినాడలో పర్యటించిన జేఎన్టీయూలో విద్యార్థులతో లోకేశ్ ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాదయాత్ర చేసిన తర్వాత చాలా విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. ప్రతి నెలా విద్యార్థులతో మాట్లాడతానని.. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి నెలా నిర్వహిస్తామని తెలిపారు. తాను చిన్నప్పుడు బట్టీ పట్టి చదవలేదని, పాఠం మొత్తం విని నేర్చుకునేవాడినని గుర్తుచేశారు. కుంభమేళా కార్యక్రమం చూసి క్రౌడ్ మేనేజ్‌మెంట్ నేర్చుకున్నానని తెలిపారు. 'డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను మొదటిసారి హైదరాబాద్‌లో చంద్రబాబు ఇంటికి భోజనానికి పిలిచినప్పుడు చూశాను. ఆ తర్వాత రాజమండ్రి సెంట్రల్ జైలు వద్ద చంద్రబాబును అరెస్టు చేసిన సమయంలో మా కుటుంబానికి అండగా నిలబడ్డారు. కష్టకాలంలో తోడుగా వచ్చిన వారిని ఎప్పుడూ మరచిపోకూడదు. మీరు కూడా ఈ విషయం గుర్తుంచుకోవాలి' అని విద్యార్థులకు మంత్రి నారా లోకేశ్ సూచించారు. కులం, మతం, ప్రాంతం పేరుతో కొంతమంది గొడవలు పెడుతున్నారని, ఏ కుటుంబంలో పుడతామో ఎవరి చేతుల్లోనూ ఉండదని చెప్పారు. కెమికల్ ఇంజనీరింగ్ మంచి కోర్సు అని, భవిష్యత్తులో అనకాపల్లిలో కెమికల్ ఫార్మా కంపెనీలు పెడతామని లోకేశ్ తెలిపారు. త్వరలో రాష్ట్రానికి 760 కంపెనీలు తీసుకొస్తున్నామని, అగ్రికల్చర్ ఎంత ముఖ్యమో.. పరిశ్రమలు కూడా అంతే ముఖ్యమని మంత్రి నారా లోకేశ్ అన్నారు. దావోస్ వెళ్లి వచ్చిన తర్వాత విశాఖపట్నంలో చాలా కంపెనీలకు శంకుస్థాపన చేశామని చెప్పారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి ఆసక్తికర సమాధానం ఇచ్చారు. 'మీరెప్పుడైనా క్లాస్‌లకు బంక్ కొట్టారా?' అని విద్యార్థులు అడగగా, లోకేశ్ నవ్వుతూ 'తాను ఎప్పుడు బంక్ కొట్టలేదు' అని సమాధానమిచ్చారు. తాను ఎంబీఏ చదువుతున్న సమయంలో 90శాతం అటెండెన్స్ ఉందని, తన భార్య బ్రాహ్మణికి 100 శాతం అటెండెన్స్ ఉందని ఆయన చెప్పారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా సంభాషించిన లోకేశ్.. వారి సందేహాలను నివృత్తి చేశారు.

# ఐపిఎస్ అధికారిపై ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ఐపీఎస్ అధికారుల సంఘానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'ఎవరినీ ఉద్దేశ్యపూర్వకంగా అన్న మాటలు కాదు.. మనోభావాలు దెబ్బతింటే క్షమాపణలు చెబుతున్నాను. సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్బలంతో నాపై, నా కుటుంబం పై రాజకీయ కక్షకు తెగబడ్డారు. పోలీసులు, అధికారులు అంటే నాకు ఎంతో గౌరవం ఉంది. కానీ కొందరు.. మేము సమ్మక్క జాతరకు వెళ్తున్న క్రమంలో అడ్డుకొని, తీవ్ర ఒత్తిడికి గురి చేశారు. ఆ ఫ్రస్టేషన్, ఒత్తిడిలో తెలియకుండా నోరు జారాను. అంతే తప్ప ఉద్దేశ్య పూర్వకంగా అన్న మాటలు కావు. నా మాటలతో ఎవరివైనా మనోభావాలు దెబ్బతింటే వారికి నా క్షమాపణలు తెలియజేస్తున్నాను. ఈ విషయంలో కొందరు పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ వివాదాన్ని ఇంతటితో ముగించాలని అందరిని వేడుకుంటున్నాను.' అని అభ్యర్థిస్తూ కౌశిక్ రెడ్డి వీడియో విడుదల చేశారు. గురువారం నాడు వీణవంకలోని స్థానిక సమ్మక్క సారలమ్మ జాతరకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కుటుంబ సమేతంగా వెళ్లారు. ఆ సమయంలో పోలీసులకు, కౌశిక్ రెడ్డికి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. సహనం కోల్పోయిన కౌశిక్ రెడ్డి.. ఐపీఎస్ అధికారిని మతం పేరుతో దూషించారు. దీన్ని తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర ఐపీఎస్ అధికారుల సంఘం.. కౌశిక్ రెడ్డి తీరును తీవ్రంగా ఖండించింది. ఆయన చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని.. వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో స్పందించిన కౌశిక్ రెడ్డి.. పోలీసులకు క్షమాపణలు చెబుతూ ఎక్స్ వేదికగా వీడియో విడుదల చేశారు. తన వ్యాఖ్యల పట్ల వివరణ ఇచ్చారు. తన క్షమాపణల అనంతరం ఈ వివాదాన్ని ఇక్కడితో ముగించాలని కౌశిక్ రెడ్డి కోరారు. అయితే ఐపీఎస్ అధికారిపై బీఆర్ఎస్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఐపీఎస్ అధికారుల అసోసియేషన్ పేర్కొంది. మతం పేరుతో ఆరోపణలు చేయడం దారుణమని చెప్పుకొచ్చింది. కరీంనగర్ సీపీ గౌస్ ఆలంపై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. విధుల్లో నిబద్ధతతో పనిచేస్తున్న అధికారిపై వ్యక్తిగత దాడి చేశారని అసోసియేషన్ మండిపడింది. మత మార్పిడుల ఆరోపణలకు ఎలాంటి ఆధారాలూ లేవని తెలంగాణ ఐపీఎస్ అధికారుల అసోసియేషన్ స్పష్టం చేసింది. ఈ ఘటన సివిల్ సర్వీస్ అధికారుల మనోబలాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని తెలిపింది. ఎమ్మెల్యే ప్రవర్తనపై తక్షణ విచారణకు డిమాండ్ చేసింది. ఎమ్మెల్యే నుంచి బహిరంగ క్షమాపణ కోరింది. ప్రస్తుతం పనిచేస్తున్న అధికారి మతమార్పిడికి ప్రయత్నిస్తున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తూ.. అతని మతం గురించి చేసిన ఆరోపణలతో తీవ్రంగా కలత చెందుతున్నామని పేర్కొంది. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ క్రమంలో కౌశిక్ రెడ్డి క్షమాపణలు తెలిపారు.

# జంతువుల కొవ్వులు లేవని ఎక్కడా నిర్ధరణ కాలేదు: తితిదే ఛైర్మన్ బీఆర్‌నాయుడు

మొదటి పేజీ తరువాయి



శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కమీషన్ల కోసం కక్కుర్తిపడి భోలే బాబా డెయిరీకి టెండర్లు ఇచ్చారని, గత తితిదే ఛైర్మన్, ముఠా మేస్త్రి సహకారం లేకుండా ఇవన్నీ చేయగలరా అని ప్రశ్నించారు. "సుబ్బారెడ్డి పీఏ చిన్నప్ప ఖాతాలోకి రూ.కోట్లు వచ్చాయి. ఆ ఖాతా నుంచి ఎక్కడికి వెళ్లాయో సీబీఐ వెల్లడించాలి. ఈ అక్రమాల వెనుక ఉన్నవారి పేర్లు బయటపెట్టాలని సీబీఐని కోరుతున్నాం. కూటమి ప్రభుత్వం రాకుంటే ఆ కల్తీ నెయ్యి ఇంకా కొనసాగేది. దుర్మార్గుల నుంచి తితిదేని మనమంతా కాపాడుకోవాలి"అని బీఆర్ నాయుడు అన్నారు.

# గద్దర్ 78 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు

మేకార్తి దినపత్రిక జనవరి 31 గంభీరావుపేట మండల రిపోర్టర్

ఈరోజు గంభీరావుపేట మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో జై భీమ్ చౌరస్తా వద్ద ప్రజాయుద్ధ నౌక గద్దర్ గుమ్మడి విట్టల్ 78వ జయంతి వేడుకలు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం మాట్లాడుతూ కేవలం పాటలు రాసి, పాడి కోట్లాది జనం గుండె చప్పుడు కాలేదాయన. ఆచరణ ప్రక్రియకు వెనుకాడక అజ్ఞాతంలోకి వెళ్లి సంవత్సరాల పాటు ఉద్యమ యుద్ధరంగంలో సైనికుడై ముందు నడిచినవారు. అందుకే తిరిగి మైదానంలోకి అడుగిడినా ప్రజాసైనికుని పాత్ర నిర్వహిస్తూ వచ్చిన ప్రజా యుద్ధనౌక గద్దర్ గారి జయంతి జ్ఞాపకం ! దళిత రచయిత గద్దర్ గా అందరికీ సుపరిచితమైన గుమ్మడి విఠల్ రావు గారు ప్రముఖ విప్లవ కవి. వారికి గద్దర్ అనే పేరును స్వాతంత్ర్యం రాకముందు బ్రిటిష్ రాజ్యాన్ని వ్యతిరేకించిన "గదర్ పార్టీ" కి గుర్తుగా పెట్టుకోవడం జరిగింది. గుమ్మడి విఠల్ గారు మెదక్ జిల్లాలోని తూప్రాన్ గ్రామంలో లచ్చుమ్మ, శేషయ్యలకు 1948లో దళిత కుటుంబంలో జన్మించారు. నిజామాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలో విద్యాభ్యాసం చేసిన గద్దర్. ఇంజనీరింగ్ విద్య హైదరాబాద్‌లో చదివారు. ఆంధ్రమహాసభ ఉద్యమస్ఫూర్తితో 1969 నాటి ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఉబికి వచ్చినట్టే, 1969 ఉద్యమం మిగిల్చిన నిరాశానిస్పృహల నుంచి విప్లవోద్యమ లావా ఎగిసిపడిందన్న అవగాహన ఉన్నవారు. భావ వ్యాప్తికోసం ఆయన ఊరురా తిరిగి ప్రచారం చేశాడు. కేవలం పాటలు రాసి, పాడి కోట్లాది జనం గుండె చప్పుడు కాలేదాయన. ఆచరణ ప్రక్రియకు వెనుకాడక అజ్ఞాతంలోకి వెళ్లి సంవత్సరాల పాటు ఉద్యమ యుద్ధరంగంలో సైనికుడై ముందు నడిచినవాడు గద్దర్. అందుకే తిరిగి మైదానంలోకి అడుగిడినా ప్రజాసైనికుని పాత్ర నిర్వహిస్తూ వచ్చాడు. 1971లో బి.నరసింగరావు ప్రోత్సాహంతో మొదటి పాట "ఆపర రిక్షా" రాశారు. ఆయన మొదటి ఆల్బం పేరు గద్దర్.. ఇదే ఆయన పేరుగా స్థిరపడింది.ప్రారంభంలో గద్దర్ గారు కుటుంబ నియంత్రణ, పారిశుధ్యం వంటి అనేక సామాజిక విషయాల గురించి ఆయన బుర్రకతలను తయారు చేసుకొని ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించేవారు. ఆ తర్వాత ఆయన అనేక పాటలు రాసారు. 1972 లో జన నాట్య మండలి ఏర్పడింది. ఇది పల్లెల్లో జరుగుతున్న ఆకృత్యాలను ఎదురించెందుకు. దళితులను



మేల్కొల్పెందుకు వారిని చైతన్య పరిచేందుకు ఏర్పడింది. అయితే 1975లో గద్దర్ బ్యాంకు రిక్రూట్‌మెంట్ ఎక్షమ్ రాసి కెనర బ్యాంకులో క్లార్క్ గా ఉద్యోగం సంపాదించారు. తర్వాత వివాహం చేసుకున్నారు, భార్య పేరు విమల, ఆయనకు ముగ్గురు పిల్లలు, సూర్యుడు, చంద్రుడు ( 2003 లో అనారోగ్యంతో మరణించారు), వెన్నెల ఉన్నారు. జీవితం తొలి దశలో గద్దర్ గారు1980లలో విప్లవ కారుడిగా అజ్ఞాత జీవితం గడిపారు. అప్పట్లో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్-లెనినిస్ట్) పీపుల్స్ వార్ సభ్యులు గా ఉండేవారు. ఆ పార్టీ యొక్క సాంస్కృతిక విభాగంలో భాగం అయ్యి విస్తృతంగా ప్రజల్లో ప్రదర్శనలు ఇచ్చేవారు. 1997లో గద్దర్ గారి మీద విఫలమైన హత్య ప్రయత్నం జరిగింది. మాభూమి సినిమాలో సాయుధ పోరాట యోధుడు యాదగిరి పాత్రలో నటించి యాదగిరి పాడిన బండెనక బండి కట్టి అనే పాటను ఆయనే పాడి, ఆడారు. 1984 లో ఆయన ఉద్యోగానికి రాజీనామా చేసాడు. 1985 లో కారంచేడులో దళితుల హత్యలకు వ్యతిరేకంగా పోరాడాడు. జన నాట్య మండలిలో చేరాడు. ఒగ్గు కథ, బుర్ర కథ, ఎల్లమ్మ కథ ల ద్వారా గ్రామీణ ప్రజల్లోకి వెళ్ళాడు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిషా, బీహార్ రాష్ట్రాల్లో కూడా ప్రదర్శనలు ఇచ్చాడు. కింద గోచి ధోతి, పైన గొంగళి ధరించేవాడు. ఆయన పాడే పాటలకు ప్రజల్లో చైతన్యం కలిగిస్తుంటాయి. దళిత పేదలు అనుభవిస్తున్న కష్ట, నష్టాలను ఆయన, ఆయన బృందం కళ్ళకు కట్టినట్టుగా పాటలు, నాటకాల రూపంలో తెలియ జెప్పేవారు. ఆయన పాటలు వందలు, వేలు కాసెట్ లు గా, సి డిలుగా రికార్డ్ అయ్యి అత్యదికంగా అమ్ముడుపోయాయి. మర్రి చెన్నారెడ్డి రెండవసారి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నక్సలైట్స్ పై ఆయన ఉదారంగా వ్యవహరించారు, వారిపై నిషేధం ఎత్తి వేయబడింది. 1990 ఫిబ్రవరి 18 న జన నాట్య మండల ఈ కార్యక్రమంలో మాలల ఐక్యవేదిక జాతీయ కార్యదర్శి బిట్ల శివ శ్రీనివాస్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి దోసల ప్రేమ్ కుమార్ జిల్లా నాయకులు మద్దెల రాజనర్స్ ఏడబోయిన ప్రభాకర్ తుమ్మల సాయికుమార్ గంగి స్వామి నాందేడ్ అనిల్ కుమార్ బంటు ప్రసాద్ తోడేటి చంద్రయ్య బరిగెల అనూజ్ టేకుమల్ల పర్ష రాములు తదితరులు పాల్గొన్నారు

# కొమురవెల్లి మండల కేంద్రంలో ప్రజా యుద్ధనౌక గద్దరన్న 78వ జయంతి వేడుకలు

మేకార్తి దినపత్రిక జనవరి 31 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



కొమురవెల్లి మండల కేంద్రంలో ప్రజా వాగ్గేయకారులు ప్రజా యుద్ధనౌక గద్దరన్న 78వ జయంతి వేడుకలు తెలంగాణ సాంస్కృతిక సారథి కవి గాయకులు పిన్నింటి రత్నం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించి మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువల గురించి తెలంగాణ సమాజ మార్పు గురించి తన మాట పాటల ద్వారా రగిలే జ్వాలై ఎన్నో చైతన్య కార్యక్రమాలు నిర్వహించారని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం గురుంచి ఎంతో త్యాగం చేశారని రైతు కూలీల గురించి అడవి బిడ్డల గురించి కుల వివక్షత గురించి మూడ నమ్మకాల గురించి పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలం అని బహుజన బ్రతుకులలో వెలిగే పాటగా జీవించారని మన రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ సేవలను గుర్తించి గద్దర్ అవార్డులు కూడా ఇచ్చి గౌరవించుకున్నదని కొనియాడారు,ఈ కార్యక్రమంలో కొమురవెల్లి ఉప సర్పంచ్ పోతుగంటి శ్రీనివాస్, ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పిన్నింటి దాసు, దేవస్థానం డైరెక్టర్ సార్ల లింగం, మాజీ ఎంపిటిసి మేరుగు కృష్ణ,పిఎసి యస్ మాజీ డైరెక్టర్ బత్తిని నర్సింహులు,గద్దరన్న అభిమాన నాయకులు గొల్లపల్లి ఆంజనేయులు,పంజాల నర్సిములు,తీన్మార్ మల్లన్న టీం నాయకులు పుట్ట రమేష్ సోషల్ మీడియా కన్వీనర్ రమేష్,పిన్నింటి కుమార్,గడ్డం పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల పట్టణంలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

**- కాటం తేజ-సంజీవులు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

మేకార్తి దినపత్రిక జనవరి 31 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ 2వ వార్డ్ అభ్యర్థిగా కాటం తేజ-సంజీవులు 2,3,11వ వార్డుల్లో నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు వార్డులోని ఇంటింటా తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేసి తమను ఆశీర్వదించాలని కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తూ పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశ పెడుతూ ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని వారు అన్నారు. మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలతో పాటు ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమన్నారు. ఏ ఆపద వచ్చినా పట్టణ ప్రజలకు అండగా ఉంటామని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# టిఆర్టిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**- పి ఆర్ సి ని ప్రకటించి, ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి**
**- తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్**
**- ఉత్తమ మండల విద్యాధికారి కృష్ణ హరిని ఘనంగా సన్మానించిన టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ**

మేకార్తి దినపత్రిక, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

నేడు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ ఎల్లారెడ్డిపేట ఉన్నత పాఠశాలలో టిఆర్టిఎఫ్ క్యాలెండర్ ను మండల విద్యాధికారి కృష్ణహరి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం రిపబ్లిక్ డే సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఉత్తమ మండల విద్యాధికారిగా ఎంపికైన మండల విద్యాధికారి కృష్ణ హరినీ టిఆర్టిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ...317 జీవో కి పరిహారం గా తీసుకొచ్చిన జీవో 190 అమలుపరిచి ఉద్యోగ ఉపాధ్యాయ డిప్యూటేషన్ బదిలీలను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. పిఆర్సి గడువు పూర్తయి రెండు సంవత్సరములు గడిచినను పిఆర్సి నివేదిక తెప్పించుకొని అమలు పరచకపోవడం సరైన పద్ధతి కాదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పిఆర్సి నివేదికను తెప్పించుకుని 60% ఫిట్మెంట్తో అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు రావలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను పెండింగ్ లో ఉన్న డిఏలను, జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ బిల్లులను, జిపిఎఫ్ ఫైనల్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, కొనరావుపేట మండల అధ్యక్షుడు విష్ణు, మండల ప్రధాన కార్యదర్శి సుల్తాను రాజ్, టిఆర్టిఎఫ్ నాయకులు దాసరి శ్రీధర్, కనకయ్య, మల్లారెడ్డి, రాజు, రవీందర్, దేవదాస్, తుకారం, దాసరి శ్రీధర్, చిరంజీవి, రాజలింగం, రెడ్డి రవి, మిట్టపల్లి లక్ష్మీనారాయణ, తారాచంద్, మిరియం, సువర్ణ వైదేహి,మంజుల, మాలతి,పద్మ ,కవిత, శారద ,జ్యోతి, అనూష, రాణి, ఉమారాణి, శ్రీకాంత్ ప్రశాంత్, రాజేష్ , రమేష్, శ్రీధర్ చంద్రశేఖర్, శ్రీనివాస్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఇండియన్ ఐకాన్ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

**- మల్లేశం యాదవ్ కు అవార్డు రావడం గ్రామానికే గర్వకారణం**
**- నర్మాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో మల్లేశం ను సన్మానించిన సర్పంచ్ రాజబోయిన అర్చన, పాలకవర్గం**

మేకార్తి దినపత్రిక జనవరి 31 గంభీరావుపేట మండల రిపోర్టర్



గంభీరావుపేట మండలం నర్మాలకు చెందిన బొంగు మల్లేశం యాదవ్ కు ఇండియన్ ఐకాన్ అవార్డు పొందడం గ్రామానికి గర్వకారణమని గ్రామ సర్పంచ్ రాజబోయిన అర్చన అన్నారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో అవార్డు గ్రహీత మల్లేశం యాదవ్ ను పాలకవర్గంతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అర్చన మాట్లాడుతూ.. నర్మాలకు చెందినయువ రైతు మల్లేశం ఆర్ఎంపి గా ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ,గత కొంతకాలంగా సేంద్రియ పద్ధతిలో పలు రకాల కూరగాయల సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడని,ఇంతకు ముందు హైదరాబాద్ లో మహానంది అవార్డుతో పాటు, ఇటీవల వరంగల్ వేదికగా ఇండియన్ ఐకాన్ అవార్డు పొందడం అభినందనీయమని,భవిష్యత్తులో ఇంకా ఎన్నో అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొర్రె సుదర్శన్, వార్డ్ సభ్యులు కర్రోళ్ల జ్యోతి గుండెల్లి చంద్రయ్య భత్తిని రాజశేఖర్ ఓరగంటి ఎల్లయ్య పౌడాల బాలలక్ష్మి గెరిగంటి మానస గుండెల శిరీష గుండెల్లి కళ్యాణ్ కుమార్ నిమ్మల రమేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి రమేష్, రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు పురం రాజేశ్వరరావు నాయకులు రాజబోయిన ఆంజనేయులు బాలనర్సు మహేందర్ కారోబార్ భాస్కర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రసులబాద్ గ్రామసభ.



మేకార్తి దినపత్రిక జనవరి 31 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

కొమురవెల్లి మండలం రసులబాద్ గ్రామంలో సర్పంచ్ పచిమడ్ల అనుష స్వామి గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎంపీడీవో లక్ష్మప్ప విచ్చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ గ్రామములో ఏ సమస్యలను సర్పంచి కి మరియు సెక్రటరీ కి తెలియజేయాలని చెప్పడం జరిగింది .గ్రామ అభివృద్ధి కోసం మేము ప్రతినిత్యం గ్రామపంచాయతీకి తోడుంటామని చెప్పారు. గ్రామ ప్రజలందరూ తడి చెత్త పొడి చెత్త వేరు చేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్లు అంద చేయాలని కోరారు. అలాగే ఉపాధి కూలీలంత ఉపాధి పనికి రావాలని తెలియజేశారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో వార్డు సభ్యులందరూ వారి వారి వార్డులలో ఏ పనులు ఉన్నా గ్రామపంచాయతీ దృష్టికి తీసుకురావాలని చెప్పారు గ్రామంలో ప్రతి నిధులను గ్రామపంచాయతీ నోటీసు బోర్డులో పెట్టాలని సెక్రటరీ కి తెలియజేశారు .గ్రామంలో మహిళా భవనం కావాలంటే మహిళలందరూ గ్రూపులను పెంచాలని వివో అధ్యక్షురాలికి చెప్పడం జరిగింది. గ్రామంలో వీధి దీపాల గురించి మరియు వాటర్ సమస్య ఏదన్న వెంటనే సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు. గ్రామంలో పలు అభివృద్ధి పనుల గురించి తీర్మానించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్రోళ్ల దర్శనం సుదర్శన్ పంచాయతి సెక్రటరీ బాల నరసయ్య ఏఎస్ఐ సత్యనారాయణ రెడ్డి ఏఈఓ రవళి నవీన్ రమేష్ సంపత్ మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి గౌడ్ గ్రామ వార్డు సభ్యులు మల్లేశం బౌద్ధార్ లక్ష్మి పరశురాములు మరియు గ్రామ ప్రజలు అబ్దుల్లా ఐలేని యాదయ్య శ్రీనివాస్ రాజు భాను రాములు కిరణ్ విష్ణు స్వామి సంతోష్ సందీప్ కనకయ్య యువకులు మహిళలు లచ్చవ్వ భద్రవ గ్రామపంచాయతీ సిబ్బంది యాదయ్య లక్ష్మి రాజు మరియు యువకులు మహిళలు పాల్గొన్నారు.

# రగుడు చెక్ పోస్ట్ వద్ద భారీ వెండి సీజ్

మేకార్తి దినపత్రిక జనవరి 31



సిరిసిల్ల మండలం రగుడువద్ద ఉన్న ఎస్ ఎస్ టి బృందం చెక్ పోస్ట్ లో వాహన తనిఖీలు నిర్వహించగా ఈ సందర్భంగా టీఎస్ 08టం 6726 గల కారును పోలీస్ బృందం ఆపితానికి చేయగా భారీగా 2.3 కేజీ వెండిని గుర్తించబడిన ది ఈ వెండి దాదాపు 10 లక్షల రూపాయలు విలువ గుర్తించబడిన ది. మొత్తానికి ఎన్నికల నిబంధనలు చట్టపరమైన విధానాల ప్రకారం. ఎస్ ఎస్ టి బృంద0 సమక్షంలో మధ్యవర్తుల పంచనామ సాక్షుల స్వాధీనం చేసుకోవడమైనది.

# కరీంనగర్ 44వ డివిజన్ కార్పొరేషన్ అభ్యర్థి చారగొండ కవిత- బుచ్చిరెడ్డి గారి ప్రచారం

మేకార్తి దినపత్రిక కరీంనగర్ జిల్లా తేది 31జనవరి

ఈరోజు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా 44వ డివిజన్ అభ్యర్థిగా చారగొండ కవిత బుచ్చి రెడ్డి గారు వార్డ్ లో ఎన్నికల ప్రచారం లో భాగంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మేము చేసిన అభివృద్ధి పనులు చూసి మమ్మల్ని గెలిపించాలి అన్నారు మాకు మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు ఏ చిన్న సమస్య ఉన్న ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకొని వార్డు అభివృద్ధికి సహకరించాలన్నారు అనునిత్యం ప్రజలలో ఉండే అభ్యర్థిని గెలిపిస్తే వార్డు మరింత అభివృద్ధి చెందుతుంది ఏ చిన్న సమస్య వచ్చినా అర్ధరాత్రి సమయంలో కూడా స్పందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు



# సమ్మక్క -సారలమ్మను దర్శించుకున్న

**- బిఆర్ఎస్ నాయకులు సందీప్ రెడ్డి.**

మేకార్తి దినపత్రిక జనవరి 31 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల పట్టణ శివారులో ఉన్న బురామియా తోట లో కొలువై ఉన్న సమ్మక్క సారలమ్మ జాతర కు బిఆర్ఎస్ నాయకులు సందీప్ రెడ్డి హాజరై తల్లులను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ,బురామియా తోట ప్రజలు శ్రేయస్సు, అభివృద్ధి సుఖ సంతోషాల కోసం అమ్మవార్లను ప్రార్థించారు.

# రోడ్డు భద్రత మాసం ముగింపు

**- చేర్యాల పంచతంత్ర పాఠశాల విద్యార్థులు**

మేకార్తి దినపత్రిక జనవరి 31 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




రోడ్డు భద్రత నియమాలు ను పాత బస్టాండ్ కూడలిలో ప్లే కార్డ్స్ పట్టుకొని స్లోగన్స్ ఇస్తూ జాగ్రత్తపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐ రమేష్ మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటించాలి అని అన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ పేరెంట్స్ రోడ్డు భద్రత విషయాలలో కచ్చితంగా పాటించేటట్టు చూడాలని సూచించారు హెల్మెట్ లేకుండా పేరెంట్స్ ని బయటకు పంపకండి అని చెప్పారు , సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, భద్రత విషయాలు సూచించారు పాఠశాల యజమాన్యం , విద్యార్థులు సిఐ కి ధన్యవాదాలు తెలిపారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన కృష్ణ ఆదిత్య

మేకార్తి దినపత్రిక జనవరి 31 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



తెలంగాణ ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర క్యాలెండర్ ను కమిషనర్ కృష్ణ ఆదిత్య చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బరిగల నారాయణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌశీటీ రవి వర్కింగ్ ప్రెసిడెంట్ పైసా వినోద్ కుమార్ నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు డా అయితే.రాజేష్ ప్రధాన కార్యదర్శి వద్లూరి పరుశురాములు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి,శ్రీ జమదగ్ని-రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవానికి ఆహ్వానం.

మేకార్తి దినపత్రిక జనవరి 31 మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం రిపోర్టర్ రాము.



మెదక్ జిల్లా నిజంపేట్ మండలంలోని కల్వకుంట గ్రామంలో ఈ నెల 30/01/ 2026 శు క్రవారం నుండి 04/02/2026బుధవారం వరకు జరుగు శ్రీశ్రీశ్రీ మల్లిఖార్జున,శ్రీ జమదగ్ని-రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవానికి హాజరుకావాల్సిందిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి ఆహ్వానం పలికిన కల్వకుంట గ్రామ యాదవ సంఘం సభ్యులు ఈ సందర్భంగా యాదవ సంఘం సబ్యులకు దేవాలయ అభివృద్ధికి 51000/-రూపాయలను ఆర్థికసహాయం ఇవ్వడం జరిగింది ఈ సందర్బంగా వారు తిరుపతి రెడ్డి ధన్యవాదములు తెలియజేసారు కార్యక్రమంలో కల్వకుంట గ్రామ సర్పంచ్ కొండల్ రెడ్డి గారు యాదవ సంఘం సభ్యులు,మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పాఠశాలలకు కాంప్లెక్స్ సమావేశాలు

మేకార్తి దినపత్రిక, జనవరి 31 ముస్తాబాద్



ముస్తాబాద్ మండల కేంద్రంలో మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలలకు 2 రోజుల పాటు కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించడం జరిగిందని మండల విద్యాధికారి నిమ్మరాజి రెడ్డి తెలిపారు. ఇట్టి సమావేశాలలో ఎఫ్ ఎల్ ఎస్ విధానం పై సులువు పద్ధతిలో బోధన విధానం మారుతున్న టెక్నాలజీ కి అనుగుణం గా బోధన ఏఫ్ ఎల్ ఎస్ మాక్ టెస్ట్ ఫలితాలు, అనే వాటిపై చర్చించినారు ఇట్టి సమావేశాలకు ఆర్పీలుగా రాజేశం ,శివ శంకర్, రాజేందర్, శ్రీనివాసు లు వ్యవహరించారు. పలు పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లాలో బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాల ముగింపు ఉత్సవాలు

మేకార్థి దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇంచార్జి తాళ్ల రవీందర్ రెడ్డి జనవరి 31





ఈరోజు బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో ఈ రోజు శ్రీవాణి హైస్కూల్ లో రోడ్డు భద్రత వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులు గా జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ సార్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ శ్రీకాంత్ రెడ్డి గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ సార్ మాట్లాడుతూ రోడ్డు దాటేప్పుడు ముందు కుడివైపు తర్వాత ఎడమవైపు మళ్ళీ కుడివైపు చూసి దాటాలి.జీబ్రా గుర్తు వున్నచోట మాత్రమే రోడ్డు దాటాలి.ఫుట్ పాత్ లేని చోట్ల రోడుకు కుడి వైపున నడవాలి.ఎప్పుడూ ఫుట్ పాత్ మీదే నడవాలి రోడ్డు మీద కాదు.వాహనాలు నడుస్తున్నపుడు ట్రాఫిక్ ఐలెండ్ (రోడ్డు మధ్యలో వుండే కట్ట) నిండి బయటకు అడుగు పెట్టడం చాలా ప్రమాదం.పోలీసు మనందరి మిత్రుడు సదా అతని సహాయం పొందాలి.పార్క్ చేసి వున్న (నిలిచి వున్న) వాహనముల వెనుక నుండి ఎప్పుడూ పరిగెత్తి వెళ్ళవద్దు.కనపడని రోడ్డు మలుపులు దగ్గర దాటేప్పుడు ఎక్కువ జాగ్రత్తగా వుండాలి.అని అన్నారు" ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి అన్నారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి మరియు సిద్దిపేట జిల్లా జనరల్ సెక్రెటరీ సత్యం క్యాషియర్ జీ శ్రీకాంత్ మరియు కార్యవర్గ సభ్యులు బాలకృష్ణ సికిందర్ రవీందర్ రెడ్డి వెంకటేష్ సురేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# నూతన సర్పంచుకు ఘన సన్మానం

**- జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం ఆధ్వర్యంలో**

మేకార్తి దినపత్రిక జనవరి 31 గంభీరావుపేట మండల రిపోర్టర్



ఈరోజు జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో వేములవాడ నియోజకవర్గం కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన మిత్రుడు అడ్వకేటు సింగం శ్రీహరి గారిని శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ సింగం శ్రీహరి మాట్లాడుతూ ఈ యొక్క విజయం గ్రామ ప్రజల విజయంగా భావిస్తున్నాను బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ముందుండి పనిచేస్తానని గ్రామ అభివృద్ధిలో ముందు వరిసాలో ఉంటానని గ్రామం ను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తామని ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి ప్రతి సమస్యను ఎన్ని ఒడిదోడుకులు ఎదురైన గ్రామ అభివృద్ధికి తోడ్పాటు చేస్తానని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో గంభీరావుపేట మాజీ ఎంపీటీసీ మేజర్ గ్రామపంచాయతీ 3 వార్డు సభ్యుడు ఎగదండి స్వామి నర్మల మాజీ సర్పంచ్ ఎడబోయిన రాజు జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు పాల్గొన్నారు

# విద్యుత్ సమస్యలపై అరా తీసిన గ్రామ సర్పంచ్ కోమిరే నరేష్ .

మేకార్తి దినపత్రిక జనవరి 31 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.



సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద చీకోడ్ గ్రామ సర్పంచి గారి ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారులకు గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలు వివరించి తక్షణమే విరిగిన స్తంభాలను తొలగించాలి మరియు వీధి దీపాలకు సంబంధించిన లైన్లు పరిశీలించడం జరిగింది.ముఖ్యంగా గ్రామ సర్పంచ్ గారి కోరిక మేరకు పెద్ద చెరువు బతుకమ్మ ఘాటు నుండి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం వరకు నూతనంగా స్తంభాలు స్ట్రీట్ లైట్ సంబంధించిన లైన్ వేయాలని మరియు హై స్కూల్ లోసంబంధించిన11 లైన్ షిఫ్టింగ్ చేయాలని కోరడం జరిగింది.పై సమస్యలపై స్పందిస్తూ విద్యుత్ శాఖ అధికారులు అతి త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోమీరే నరేష్ గారు ఉప సర్పంచ్ కొంగర కొండల్ రెడ్డి గారు మరియు వార్డు మెంబర్స్ ఎండి సాదిక్ కుంబాల రాజు కంకణాల రాజు మెదనూరి వెంకటయ్య బండ అనిల్ కుమార్ విద్యుత్ శాఖ అధికారులు ఏఈ కనకరాజు గారు మరియు లైన్ ఇన్స్పెక్టర్ ఖలీముద్దీన్ విద్యుత్ సిబ్బంది మహేష్ గారు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మొతోజీ వెంకట్ చారి దోసల ముత్యం తదితరులు పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులు వ్యవసాయ వ్యాపారం పై అవగాహన కలిగి ఉండాలి

**- సేంద్రియ పద్ధతిలో సాగు చేసిన కూరగాయల స్టాలు ఏర్పాటు**
**- ఆద్య లో కూరగాయల వెజ్ ఎంటర్ప్రెన్యూర్స్ కార్యక్రమం**

మేకార్తి దినపత్రిక, జనవరి 31పుల్ల సాగర్ సిద్దిపేట రిపోర్టర్





పంట సాగు పద్ధతులు, వ్యాపార నైపుణ్యాలు, రైతుల శ్రమను విద్యార్థులు తెలుసుకోవాలని ఆధ్యా పాఠశాల చైర్మన్ మాధవి లత అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఆధ్యా పాఠశాలలో వ్యవసాయం,కూరగాయల వ్యాపార నైపుణ్యం పై విద్యార్థులచే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేంద్రీయ పద్ధతిలో కూరగాయల సాగు, రైతులు ఎదుర్కొనే కష్టాలు, పండ్లు, ఆకుకూరలు, కూరగాయల అమ్మకాల బాధ్యతలను ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకోవాలని విద్యార్థులచే స్టాలు ఏర్పాటు చేసి ఆదాయ వ్యయాలపై అవగాహన కలిగేలా ఈ కార్యక్రమానికి నిర్వహించినట్లు తెలిపారు. దీని ద్వారా విద్యార్థులు జట్టుగా పనిచేయడం వ్యాపార నైపుణ్యాలపై పట్టు సాధించారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిన్నకోడూరు మండలం శంకరాయ కుంట గ్రామానికి చెందిన ఆదర్శ రైతు మాకు మహేష్ హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# షాదన్ కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే సంబరాలు

మేకార్తి దినపత్రిక జనవరి 31 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



షాదన్ కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ గ్రాడ్యుయేషన్ డే లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులందరికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎండీ అతిక్ ఉర్ రెహమాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం పీరాన్చెరు లో గల షాదన్ కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో కళాశాల చైర్మన్ డాక్టర్ షా ఆలం రసూల్ ఖాన్ ఆధ్వర్యంలో 2022-23,2023-24,2024-25 విద్యా సంవత్సరాలలో ఉత్తిర్నులైన విద్యార్థిని విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్ ఎ మునీమ్ మాట్లాడుతూ ఉత్తిర్నులైన విద్యార్థులందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలపడంతో పాటు కళాశాలనుంచి విద్యార్థులందరికి ఏళ్ల వేళల సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎండీ అతీక్ ఉర్ రెహమాన్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అనంతరం చీఫ్ గెస్ట్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి ఫార్మర్ చైర్మన్ అఫ్ తెలంగాణ స్టేట్ కౌన్సిల్ అఫ్ హైయర్ ఎడ్యుకేషన్ మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ డే అనేది విద్యార్థులు ఉత్తిర్ణతలో విజయంసాధించడమే కాకుండా వారి తల్లిదండ్రులు,అధ్యాపకుల నమ్మకాన్ని నిలబెట్టిన రోజుగా అభివర్ణించారు. ఈ సందర్బంగా విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల మేనేజ్మెంట్ అధ్యాపకులను అభినందించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎండీ అతిక్ ఉర్ రెహమాన్, డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్ ఎ మునీమ్ , డైరెక్టర్ అఫ్ అడ్మినిస్ట్రేషన్ ప్రొఫెసర్ శ్రీనివాస్ ,డీన్ అఫ్ అకాడమిక్స్ అండ్ హెచ్ఓడి అఫ్ ఇసిఇ డాక్టర్ ఎండీ ఇలియాస్ , హెచ్ఓడి అఫ్ సిఎస్ఇ ఉ ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ జీ శ్రీధర్ , కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ నసీబ్ ఖాన్ , ఆర్ అండ్ డి డీన్ డాక్టర్ ఆమెరూల్లా ఖాన్ లోది, టీపీవో డాక్టర్ షేక్ సైదులు , డాక్టర్ జీ రవికుమార్, డీన్ అఫ్ ఐక్యూఏసి డాక్టర్ కే ఎం సుబ్రహ్మణ్యం, డాక్టర్ అఫ్రోజ్ మెహర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్ కొరాని, ఎంబిఏ హెచ్ఓడి డాక్టర్ ఇక్రాముల్లా, ఐటి హెచ్ఓడి డాక్టర్ ఇంతియాజ్, సివిల్ హెచ్ఓడి డాక్టర్ ఖదీర్, మెకానికల్ హెచ్ఓడి డాక్టర్ రాజా శ్రీకాంత్ హెచ్ఓడి అఫ్ ఈఈఈ అమీర్ ఖాన్ హెచ్ అండ్ ఎస్ హెచ్ఓడి ఆమ్తుల్ ఫాతిమా అస్ర వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# తల మీదే - రక్షణ మీదే హెల్మెట్ ధారణ - ప్రాణ రక్షణ

**- సంగం వెంకట పుల్లయ్య మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ ఆర్ టి ఏ భద్రాచలం**



మేకార్తి దినపత్రిక
భద్రాచలం:తల మీదే - రక్షణ మీదే" అనే సత్యాన్ని ప్రతి ద్విచక్ర వాహన చోదకుడు గుర్తించి, తప్పనిసరిగా హెల్మెట్ ధరించి తన విలువైన ప్రాణాన్ని కాపాడుకోవాలని సంగం వెంకట పుల్లయ్య మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కోరారు.శుక్రవారం నాడు భద్రాచలం రవాణా శాఖ యూనిట్ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ్య, అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ బి రాజశేఖర్ రెడ్డి సిబ్బంది కార్యాలయంకు వచ్చిన వారి హెల్మెట్లకు నన్ను ధరించి నిన్ను రక్షిస్తా అనే నినాదం గల రేడియం స్టిక్కర్లను అంటించి, హెల్మెట్ ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా వెంకట పుల్లయ్య మాట్లాడుతూ, ప్రతి ద్విచక్ర వాహన చోదకుడు నాణ్యమైన హెల్మెట్‌ను తలకు సరిగ్గా ధరించి, మెడ వద్ద బెల్ట్ క్లిప్‌ను సరైన విధంగా పెట్టుకొని ప్రయాణం చేయాలని సూచించారు. హెల్మెట్‌ను సక్రమంగా ధరిస్తే, రోడ్డు ప్రమాదం జరిగిన సందర్భంలో కూడా తలకు తీవ్రమైన గాయాలు తగలకుండా ప్రాణాలను కాపాడుకోవచ్చని వివరించారు.మనము జీవించి ఉంటేనే మన కుటుంబానికి మనం రక్షణగా నిలబడగలమని, అందువల్ల హెల్మెట్ ధారణను ఒక అలవాటుగా మార్చుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపై ఉందని తెలిపారు. అలాగే మన కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులకు కూడా హెల్మెట్ ప్రాధాన్యతను వివరించి, వారిని ఈ అలవాటుకు ప్రోత్సహించాలని కోరారు.తల మీదే రక్షణ మీదే హెల్మెట్ ధారణ ప్రాణ రక్షణ అనే సత్యాన్ని ప్రతి ఒక్కరూ ఎప్పటికీ మర్చిపోవద్దని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.అదేవిధంగా సెల్‌ఫోన్ ఉపయోగించి డ్రైవింగ్ చేయడం, మద్యం మత్తులో, నిద్ర మత్తులో, అతి వేగంతో వాహనాలు నడపడం ప్రమాదకరమని తెలిపారు. రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించి, రోడ్డు ప్రమాదాలను అరికట్టి తమతో పాటు ఇతర రోడ్డు వినియోగదారుల విలువైన ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బి. రాజశేఖరరెడ్డి, ఏ ఎమ్ వి ఐ, కానిస్టేబుల్ ఎన్. శివయ్య, సిబ్బంది భీముడుతో పాటు కార్యాలయంలో వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

# ఎంపి, ఎమ్మెల్యే సహకారంతో 9వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**- నారాయణఖేడ్ మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్‌లు**
**- 9వ వార్డు కాంగ్రెస్ బాణపురం రాజు ముదిరాజ్**

మేకార్తి దినపత్రిక
-జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్ మరియు నారాయణ ఖేడ్ నియోజకవర్గ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్ రెడ్డి ఆశీస్సులు, మార్గదర్శ కత్వంతో నారాయణ ఖేడ్ మున్సిపాలిటీ 9వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నట్లు బాణపురం రాజు ముదిరాజ్ తెలిపారు. గత కొన్ని సంవత్సరాలు రాజకీయంలో కొనసాగుతూ మచ్చ లేని నాయకుడిగా జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్. ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి. చెంద్రశేఖర్ రెడ్డి. సుధాకర్ రెడ్డి దగ్గర మంచి పేరు తెచ్చుకొని ప్రజలలో ఒక్కటిగా వుంటూ అందరి సుఖసంతోషాలతో ఉంటున్నాని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ పై విశ్వాసం ఉంచి కాంగ్రెస్ పార్టీ నుండి బరిలోకి దిగిన వారిని గెలిపించుకొని ప్రజల ప్రేమ, అభిమానం తన జీవితానికి దిశానిర్దేశం చేసిందని పేర్కొన్నారు. తన పదవీ కాలంలో వార్డు అభివృద్ధినే లక్ష్యంగా చేసుకొని రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ,



తాగునీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుధ్య పనులు వంటి అనేక మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్థానాని తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో కుటుంబ సభ్యుడిలా తోడుగా ఉండటం, సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుండటం తనకు వచ్చిన అవకాశం ద్వారా సాధ్యమైతుందని అని అన్నారు. నామినేషన్ వేయడానికి సుధాకర్ రెడ్డి దగ్గర ఉండి వేయించడం నా గెలుపుకు ముందడుగు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తనపై ఆదరాభిమానాలు చూపించి కాంగ్రెస్ పార్టీ తరఫున 9వ వార్డు కౌన్సిలర్‌గా గెలిపిస్తే, ఎమ్మెల్యే సంజీవరెడ్డి సహకారంతో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని బాణపురం రాజు ముదిరాజ్ హామీ ఇచ్చారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తూ సదా వారి సేవలో అహర్నిశలు నిమగ్నమై ఉంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# గుర్తుతెలియని వాహనం ఢీ... యువకుడు మృతి

**- పొగ మంచు కారణంగా ఘోర రోడ్డు ప్రమాదం**



మేకార్తి దినపత్రిక
నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలంలోని సూర్య తండా సమీపంలో శ్రీశైలం హైవే పై పొగ మంచు కారణంగా ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా కట్టంగూరు గ్రామానికి చెందిన శ్రీకాంత్ (24) తన అశోక్ లేలాండ్ వాహనంతో మురమురాల లోడుతో నల్గొండ నుంచి నాగర్ కర్నూలు వెళుతున్నాడు. సూర్య తండా సమీపంలో రోడ్డు పక్కన వాహన ఆపి రోడ్డు దాటి కాలకృత్యాలు తీర్చుకొని మళ్ళీ తన వాహనం వైపు వస్తున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ నుంచి శ్రీశైలం వైపు వెళ్తున్న గుర్తుతెలియని కారు ఢీ కొట్టి సుమారు 50 నుంచి 60 మీటర్ల దూరం ఈడ్చుకుంటూ వెళ్లడంతో అతను అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. అనంతరం మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్ సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించి మృతదేహాన్ని అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అమ్రాబాద్ లో యూరియా కోసం రైతుల అవస్థలు

**- రైతు వేదికల ద్వారా యూరియా ఇవ్వాలని కోరిన రైతులు**



మేకార్తి దినపత్రిక
నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల కేంద్రంలోని రైతు సేవ కేంద్రం వద్ద రోజు రోజుకు యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఉదయం నుంచి ఆన్లైన్లో బుకింగ్ చేసుకున్నా కూడా యూరియా ఇవ్వకపోవడంతో రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. యూరియా బుకింగ్ పై అవగాహన లేకపోవడంతో రైతులు పలు రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం వచ్చి తిండి తిప్పలు లేకుండా సాయంత్రం వరకు ఉన్నా కూడా యూరియా ఇవ్వకపోవడం వల్ల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు రైతు వేదికల ద్వారా యూరియా అందించాలని రైతులు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో వార్డును అభివృద్ధి చేస్తా


**10 వ వార్డు బి ఆర్ యస్ పార్టీ అభ్యర్థిగా సాతని శ్రీశైలం**



మేకార్తి దినపత్రిక
సదాశివపేట మున్సిపాలిటీ లో 10వ వార్డు నుండి శుక్రవారం నాడు బి ఆర్ యస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి సాతని శ్రీశైలం నామినేషన్ దాఖలు చేశారు.ముందుగా గురునగర్ కాలనిలో కొలువైన శ్రీ భావని మాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కాలనీ వాసులతో కలిసి భారీగా ర్యాలీతో బయలుదేరి నామినేషన్ దాఖలు చేశారు.వారు మాట్లాడుతూ సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సహకారంతో పదవ వార్డు నుండి బరీలోకి దిగుతున్నాను. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.పదవ వార్డు ను అభివృద్ధి పథంలో ఉంచడమే కాకుండా అన్ని వార్డులకు ఆదర్శనంగా మిలుపుతానని ప్రజల ఆశలు ఆంక్షలు అనుగుణంగా పనిచేస్తు సదా మీ సేవలో ఉండి అహర్నిశలు ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ పార్టీ నాయకులు కాలనీ వాసులు ,మహిళలు భారీగా పాల్గొన్నారు.

# మున్సిపల్ అభ్యర్థుల ప్రకటనపై స్పష్టతనిచ్చిన మంత్రి మహమ్మద్ అజారుద్దీన్

మేకార్తి దినపత్రిక



MOHAMMED AZHARUDDIN

PRESS NOTE

Subject: Clarification on Announcement of Municipal Candidates for Zaheerabad and Kohir Municipalities – Reg.

****

This is to inform the general public, media personnel, and all concerned parties that no individual or entity, other than the Incharge Minister, PCC President, DCC President, or persons explicitly authorized by the PCC, is empowered to announce or publish the list of candidates for the upcoming Municipal elections in Zaheerabad Municipality and Kohir Municipality.

As of date, no candidates have been finalized, authorized, or declared for the aforementioned municipalities. Any claims or publications to the contrary are unauthorized and without basis.

The public is requested to await official announcements from the designated authorities.

Thank you.

Mohammed Azharuddin
In charge Minister for Municipal Elections, Zaheerabad, Parliamentary Constituency

రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల ఎంపికపై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ప్రచారాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సంస్థలు మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ఖండించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు. జహీరాబాద్ మరియు కోహిర్ మున్సిపాలిటీలకు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి అభ్యర్థులను పార్టీ ఖరారు చేయలేదని, ఎవరికీ బి-ఫారాలు లేదా అధికారిక అనుమతులు ఇవ్వలేదని మంత్రి స్పష్టం చేశారు. పార్టీ ఇంచార్జ్ మంత్రి, అధ్యక్షులు, అధ్యక్షులు లేదా ద్వారా ప్రత్యేకంగా అధికారం పొందిన వ్యక్తులు తప్ప, మరెవరూ అభ్యర్థుల జాబితాను ప్రకటించే అధికారం లేదని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థుల విషయంలో వస్తున్న పుకార్లను నమ్మవద్దని, త్వరలోనే అధికారిక వర్గాల ద్వారా అభ్యర్థుల జాబితా వెల్లడవుతుందని, అంతవరకు ప్రజలు మరియు కార్యకర్తలు వేచి ఉండాలని ఆయన కోరారు.అనధికారికంగా అభ్యర్థుల పేర్లను ప్రకటించే వ్యక్తులపై లేదా సంస్థలపై నమ్మకం ఉంచవద్దని, అటువంటి ప్రచారాలకు ఎలాంటి ప్రాతిపదిక లేదని మంత్రి అజారుద్దీన్ ఈ ప్రకటన ద్వారా తేల్చి చెప్పారు.

# మేకర్తి దినపత్రిక వ్యవస్థాపకులు శ్రీనివాస్ ను సన్మానించిన గంభీరావుపేట బిజెపి నాయకులు దేవసాని కృష్ణ



మేకార్తి దినపత్రిక, జనవరి 31 సిరిసిల్ల జిల్లా బ్యూరో ఇంచార్జ్
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల దేవసాని కృష్ణ భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ దేవసాని కృష్ణ మాట్లాడుతూ మన గంభీరావుపేట ముద్దుబిడ్డ మాకు ఎంతో గౌరవంగా ఉందని అన్నారు .మేకార్తి దినపత్రిక ముందుకు పోయే విధంగా సహకరిస్తామని ఇంకా మరిన్ని ఎన్నో విజయాలు అభివృద్ధి రంగంలో కృషి చేస్తామని పుష్పగుచ్ఛమిచ్చి సన్మానించడం జరిగింది గుర్రం నాగరాజు గౌడ్ మండల బిజెపి కోశాధికారి, కలకుంట్ల కిషన్ రావు, శ్రీగాధ గణేష్, కోటయ్య గారి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన సీఎం క్రీడా ముగింపు ఉత్సవాలు...

మేకార్తి దినపత్రిక జనవరి 31 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల పట్టణం లోనీ సోషల్ వెల్ఫేర్ పాఠ శాలలో రెండు రోజులుగా జరగుతున్న సి ఏం గ్రామీణ క్రీడలను చైర్మన్ .. ఎంపీడీవో ప్రణయ్ కుమార్ కన్వీనర్ ఎంఈఓ నరేందర్ తాసిల్దార్ దిలీప్ నాయక్ ఎం పి ఓ సుధీర్ ఎస్సై వేముల నవీన్ ప్రైజుల దాతలు చేర్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ మెంబర్ రామేశ్వర్ రెడ్డిలు వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి క్రీడా కప్పులను అందించి సంబరాన్ని ముగింపు చేశారు... మండల స్థాయిలో అన్ని గ్రామాల నుండి గ్రామ కార్యదర్శుల సహకారం తో ఓపెన్ టు ఆల్ నిర్వహించడంలో విజయం సాధించారు. మండలం లోని పిడీలు లు పీఈటీలు టీచర్లు గ్రమకార్యదర్శులు అందరి సహకారం తో నిర్వహించామని కన్వీనర్ ఎంఈఓ నరేందర్అన్నారు. ఈ క్రీడల్లో ప్రతిభ చూపిన వారిని నియోజకవర్గ స్థాయికి పంపు తామని రామేశ్వర్ రెడ్డి అన్నారు... ఈ క్రీడల్లో వైస్ ప్రిన్సిపాల్ వెంకటాద్రి జ్యోతి కవిత రజిత భాస్కర్ సురేష్ కిషన్ సంతోష్ రమేష్ అరుణ స్వాతి ఎం ఆర్ మూర్తి శ్రీధర్ ఫరీద్ కార్యదర్శులు వీ రబాబు సంతోష్ సందీప్ రాజు లోకేష్ మల్లికార్జున్ రంజిత్ మధు నరేష్ రాకేశ్ పాల్గొన్నారు.

# అనుమానాస్పద ప్రాంతాలలో తనిఖీలు.

మేకార్తి దినపత్రిక జనవరి 31 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



నార్కోటిక్ డాగ్స్ తో గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణ గురించి సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిద్దిపేట పట్టణంలోని ముస్తాబాద్ చౌరస్తా , డిగ్రీ కళాశాల ఏరియా , స్టేడియం దగ్గర ఉన్న కిరాణా షాపులు, టీ కొట్టులు, మరియు ఇతర అనుమానాస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. గంజాయి ఇతర మత్తుపదార్థాల పై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది గంజాయి రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ సహకరించాలి. ఈ సందర్భంగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణంలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు మరియు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే, అమ్మిన, విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్,1908 లేదా టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించాలని ఇన్స్పెక్టర్ వాసుదేవరావు సూచించారు.

# కూలీ నుంచి గ్రూప్-2 వరకూ.. 'విజయ'లక్ష్మి స్ఫూర్తి ప్రయాణం

**- ఆంధ్రప్రదేశ్**



మేకార్తి దినపత్రిక, జనవరి ప్రతినిధి
కష్టాలకు ఎదురొడ్డి నిలబడి విజయాన్ని సొంతం చేసుకున్న మహిళ విజయలక్ష్మి. నంద్యాల (జ) రుద్రవరం (వీ) యల్లావత్తుల గ్రామానికి చెందిన ఆమె పగలంతా కూలీ పనులు చేస్తూ, రాత్రి సమయంలో చదువు కొనసాగించారు. పేద కుటుంబ నేపథ్యంతో పాటు ట్రాక్టర్ నడుపుతూ కుటుంబాన్ని పోషించే భర్త ప్రమాదానికి గురి కావడంతో ఆర్థిక సమస్యలు చుట్టుముట్టాయి. అయినా ఆమె కుంగిపోలేదు. పట్టుదలతో చదివి గ్రూప్-2లో ~~~గా ఎంపికయ్యారు

# కౌన్సిలర్ గా బరిలోకి దిగుతున్న కలం వీరుడు

- 13వ వార్డు నుండి బరిలోకి దిగుతున్న రాయల పోలయ్య



మేకార్తి దినపత్రిక

అశ్వరావుపేట : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మొట్టమొదటి మున్సిపల్ ఎన్నికల్లో 13వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థిగా ఆధార్ పార్టీ నుండి పోటీ చేస్తున్న రాయల పోలయ్య. అందరిని కలుపుకొని పోయే మనస్తత్వం ఉన్న రాయల పోలయ్య జర్నలిస్టుగా అందరికీ సుపరిచితుడే అందరి అభిమానాన్ని చూరగొన్నా పోలయ్య మొట్టమొదటిసారిగా అశ్వరావుపేటలో మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ఆధార్ పార్టీ నుండి 13వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నారు. మూడవరోజు నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన రాయల పోలయ్య . జర్నలిస్టుగా అధికారులకు ప్రజాప్రతినిధులకు రాజకీయ నాయకులు అందరికీ తెలిసినవాడుగా నోట్లో నాలుకల ఉండే పోలయ్య కు అవకాశం రావడం దాన్ని సద్వినియోగపరచుకోవడం ఆయనకి కలిసివచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతున్న రాయల పోలయ్యను ఆశీర్వదించాల్సిందిగా 13వ వార్డు ఓటర్లను అభ్యర్థిస్తూ మీడియా ద్వారా వేడుకుంటున్నారు. మరి రాయల పోలయ్య గెలుపులో మనం కూడా ఒక అడుగు ముందు కు వేద్దాం.

# బీఎల్ఓలు తప్పనిసరిగా క్షేత్రస్థాయికి వెళ్లాలి

- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి
- అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

మేకార్తి దినపత్రిక, జనవరి 31 రాజన్న సిరిసిల్ల, జిల్లా ప్రతినిధి

ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో భాగంగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) తప్పనిసరిగా క్షేత్రస్థాయికి వెళ్లాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ, తదితర అంశాలపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, జిల్లా సమీకృత




కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటరు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని ఆదేశించారు. 2002 వివరాలతో, ప్రస్తుత వివరాలు సరి పోల్చి మ్యాపింగ్ ప్రక్రియను తర్వాతగతిన పూర్తి చేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓ లు) తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో వెళ్లి ప్రక్రియను చేపట్టాలని తెలిపారు. ఇంటింటికి వెళ్లాలని స్పష్టం చేశారు. బిఎల్ఓ లు రోజువారీగా చేపట్టి ప్రోజెని మ్యాపింగ్ వివరాలను తమకు అందిస్తూ ఉండాలని పేర్కొన్నారు. బీఎల్ఓ లకు ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహణలో ఎబిఎల్ఓ లు సహకారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా పోలింగ్ బూత్ లలో ఈ ప్రక్రియలో ఇబ్బందులు ఎదురైతే సంబంధిత బూత్ లకు చెందిన బిఎల్ఓ లు అందరూ సమన్వయం చేసుకుంటే ఇబ్బందులు తొలగుతాయని చెప్పారు. నిర్ణిత గడువులోగా ఈ ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. మ్యాపింగ్ ప్రక్రియలో తప్పులు జరగకుండా చూడాలని ఆదేశించారు. ఒక ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి,నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

మేకార్తి దినపత్రిక



కొత్తగూడెం:మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్ల ప్రక్రియను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల వద్ద విధులలో ఉన్న పోలీసు అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని,అభ్యర్థులు మరియు వారి అనుచరులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించేలా చూడాలని ఎస్పీ ఆదేశించారు. గుంపులు గుంపులుగా రావడం,నినాదాలు చేయడం, ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపడతామని తెలియజేశారు.సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ,మెటల్ డిటెక్టర్లు,బారికేడ్లు,ట్రాఫిక్ నియంత్రణ వంటి భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.జిల్లాలో శాంతియుత,స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ పూర్తిగా కట్టుబడి ఉందని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు.

# కంచికచర్ల చెవిటికల్లులో ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్ జీవనోపాదుల సేవ కేంద్రం ప్రారంభం

మేకార్తి దినపత్రిక

రైతుల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా కూటమి నేతలతో కలిసి సేవ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

కంచికచర్ల మండలం చెవిటికల్లు గ్రామంలో శుక్రవారం నాడు రైతుల జీవనోపాదుల అభివృద్ధి దిశగా మరో కీలక అడుగు పడింది. ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్ (ఐ ఫ్ సీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జీవనోపాదుల సేవ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి ఘనంగా



ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రైతులు కేవలం వ్యవసాయంపై మాత్రమే ఆధారపడకుండా అనుబంధ రంగాలైన పశుపోషణ మత్స్యకారము కోళ్ల పెంపకం తేనెటీగల పెంపకం వంటి విభిన్న ఉపాధి అవకాశాలను వినియోగించుకునేలా ఈ ఐ ఫ్ సి జీవనోపాదుల సేవ కేంద్రం ఉపయోగపడుతుందని తెలిపారు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రైతులు స్వయం ఆధారితంగా ఎదగేందుకు ఇలాంటి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆమె పేర్కొన్నారు ఈ సేవ కేంద్రం ద్వారా రైతులకు అవసరమైన శిక్షణ సాంకేతిక సలహాలు మార్కెటింగ్ సహాయం అందుబాటులోకి వస్తాయని అధికారులు వివరించారు అలాగే ప్రభుత్వ పథకాలను రైతులకు చేరవేసే వేదికగా కూడా ఈ కేంద్రం పనిచేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాంచారయ్య మార్కెట్ కమిటీ గా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు మండల సమైఖ్య అధ్యక్షులు స్థానిక ప్రజాప్రతినిధులు కూటమి నేతలు వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్తులు డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు గ్రామీణాభివృద్ధి దిశగా చేపడుతున్న చర్యలకు రైతులు హర్షం వ్యక్తం చేశారు

# మీడియా సెంటర్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కె హరిత

మేకార్తి దినపత్రిక

కొమురం భీం జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని కొమురం భీం ఆసిఫాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కలెక్టరేట్ లోని రూమ్ నెం 13 లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఎం.సీ.ఎం.సీ ను జిల్లా కలెక్టర్ కె హరిత రాజ్యస మండలాధికారి లోకేశ్వర్ రావు తో కలిసి శుక్రవారం ప్రారంభించారు మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను ఎంసిఎంసి విధుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం



సకాలంలో ప్రచార ప్రకటనలకు సంబంధించిన ఎన్నికల వ్యయం ను లెక్కించాలని సూచించారు సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను గమనిస్తూ ఉండాలని ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి వై సంపత్ కుమార్ కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలు విజయవంతంగా ముగింపు

మేకార్తి దినపత్రిక

తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ పరిధిలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా ముగిసింది.ఈ ఎన్నికలు పోలింగ్ ఆఫీసర్ లక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు శాంతియుతంగా, క్రమశిక్షణతో నిర్వహించబడ్డాయి.మొత్తం 326 మంది ఓటర్లు ఉండగా, అందులో సుమారు 288 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, అత్యంత పద్ధతిగా మరియు శాంతియుత వాతావరణంలో ఓటింగ్ ప్రక్రియ సాగింది.పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను సక్రమంగా సీల్ చేసి, భద్రతా ఏర్పాట్ల మధ్య బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ హైదరాబాద్ కు పంపించడం జరిగింది.ఈ ఎన్నికల నిర్వహణలో ఎన్నికల అధికారికి సీనియర్ న్యాయవాది ఎర్రపాటి కృష్ణ, న్యాయవాదులు ధారావత్ రాధాకృష్ణ మరియు హర్షిత సహకరించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో ఈ ఎన్నికలు విజయవంతంగా ముగిసినట్లు పోలింగ్ ఆఫీసర్ తెలిపారు.

# ఫిజియో థెరపి కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు మందమర్రి జీ ఎం ను సన్మానించిన రిటైర్డ్ కార్మికులు

మేకార్తి దినపత్రిక

మందమర్రి పట్టణం లోని కేకే 1 డిస్పెన్సరీ లో ఫిజియో థెరపీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు గురువారం నాడు మందమర్రి ఏరియా జీ ఎం ఎన్. రాధాకృష్ణ, డీవైసిఎంవో డాక్టర్ మధు కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె. నాగేశ్వర్ రావు లను సింగరేణి రిటైర్డ్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు వాసాల శంకర్ మాట్లాడుతూ రిటైర్డ్ కార్మికులకు ఫిజ?యోథెరపీ మందమర్రిలో ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు. ప్రయివేటుకు వెళితే రోజుకు 300 ల రూపాయలనుండి 500 ల రూపాయలు వసూలు చేస్తున్నారని, అతి తక్కువ పెన్షన్ తో బతికే రిటైర్డ్ కార్మికులకు సింగరేణి ఏర్పాటు చేసిన ఈ ఫిజియో కేంద్రం ఎంతో ఉపయోగకరమన్నారు. అంతే కాక కేకే డిస్పెన్సరీ లో హెచ్ 1ఏసీ (మధుమేహ పరీక్ష), ఇతర రక్త పరీక్షలు కూడా చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సన్మానం కార్యక్రమం లో రిటైర్డ్ కార్మిక సంఘం సభ్యులు జక్కంపూడి రాజన్న, ఆశం కొమురన్న, సి హెచ్. గట్టయ్య, జెట్టి రవి, సీనిగరపు కుమార్, కంబాల రాజనర్సు,దాసరి రామన్న, తులసి రామ్, పారిపల్లి రాజేశం, కేదారి, ఎండి ఖలీల్, ఆర్. హన్మంటూ, పసునుర్తి నర్సయ్య, పీరయ్య తదితరులు పాల్గొన్నారు.



# కేసీజీఫ్ వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భమును పురస్కరించుకొని మహాత్మ గాంధీ కి పూలమాల వేసి నివాళులు

- ఈ కార్యక్రమము వాసవి క్లబ్ అధ్యక్షులు

మేకార్తి దినపత్రిక




వి ఎన్ కేసీజీఫ్ సమయమంతుల మోహన గంగాధర్ రావు సెక్రెటరీవి ఎన్ కేసీజీఫ్ ఉప్పల పవన్ కుమార్ సెక్రటరీ వి, ఎన్ కేసీజీఫ్ రావి క్రింది కుమార్ రాజా వి ఎన్ కే సి జి ఎఫ్ జోన్ చైర్మన్ జల్లిపల్లి దేవరాజు ఆధ్వర్యంలో మాజీ ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు కొనిజర్ల ఉమామహేశ్వరరావు మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి ఆర్యవైశ్య సంఘంజిల్లా మాజీ అధ్యక్షులు మాజీ ప్రెసిడెంట్ చీమకుర్తి వెంకటేశ్వరరావు ఆర్యవైశ్య సంఘము మండల అధ్యక్షులు సీమకుర్తి శ్రీనివాసరావు పట్టణ ఆర్యవైశ్య సంఘ ము అధ్యక్షులు జల్లిపల్లి లోకనాథ్ గుప్తా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షు లు సంకా ప్రసాద్ మాజీ వాసవి క్లబ్ అధ్యక్షులు సత్యవరపు బాలగంగాధర్ తోకల హరీష్ గుప్తా చారు గొల్ల వెంకన్న బాబు వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం వాసవి క్లబ్ మాజీఅధ్యక్షులు కోరుకొండ రామ్మోహన్ రావు వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు కంచర్ల రామారావు కన్యకా పర మేశ్వరి దేవస్థానము మాజీ అధ్యక్షులుఅధ్యక్షులుముత్తా సుమాకర్ పెద్ద మల్ల సాయిబాబు నడిపెల్లి చందు వేముల రామకృష్ణ తడికమల్ల చంద్రశేఖర్ సీమకుర్తి సుబ్బారావు తుంటెపు సత్యనారాయణ పదం పురుషోత్తం జల్లిపల్లి కోటి మరియు ఊరిలోని ప్రముఖులు పెద్దలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# జిల్లా 70 లక్షల గంజాయి స్వాధీనం.. ఒకరు !

మేకార్తి దినపత్రిక



మండలంలోని పంచగామ శివారులో అక్రమంగా సాగు చేస్తున్న గంజాయిపై ఎక్సైజ్ పోలీసులు మెరుపు దాడి చేశారు. ఈ దాడుల్లో 70 లక్షల విలువైన 678 గంజాయి మొక్కలు, 18 కిలోల ఎండు గంజాయి, ఒక కిలో విత్తనాలతో పాటు 30 వేల నగదును సీజ్ చేసినట్లు ఎక్సైజ్ డీటీఎఫ్ దుబ్బాక శంకర్ తెలిపారు. నిందితుడు నాగయ్య ను అదుపులోకి తీసుకున్నారు. గంజాయి సాగు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు

# ఫైనాన్సర్ల అడ్డగోలు దౌర్జన్యం

**- అక్రమంగా ఇళ్లలోకి చొరబడి సామాన్లు బయటకు సిబ్బంది ని అడ్డుకున్న గ్రామస్తులు**





మేకార్తి దినపత్రిక

ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న కుటుంబాలపై అమానుష ప్రవర్తన ఎన్ఎస్పి ఎస్టీ కాలనీలో కలకలం రేపింది. ఖమ్మం జిల్లా కల్లూరు మండలం ఎన్ఎస్పి ఎస్టీ కాలనీలో పిన్ కేర్ ఫైనాన్స్ సంస్థ సిబ్బంది వ్యవహారం తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా లోన్ బకాయి చెల్లించలేకపోయిన కుటుంబాలపై ఫైనాన్సర్లు హద్దులు దాటి దౌర్జన్యానికి పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. స్థానికుల వివరాల ప్రకారం, పిన్ కేర్ ఫైనాన్స్ సంస్థ ఎన్ఎస్పి ఎస్టీ కాలనీలోని పలువురు పేద కుటుంబాలకు లోన్లు మంజూరు చేసి నెలకు ఒకసారి, కొన్నిసార్లు 15 రోజులకోసారి వడ్డీతో సహా వసూళ్లు చేస్తోంది. అయితే ఇటీవల ఒక మహిళ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండటంతో లోన్ బకాయి చెల్లించలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో కొంత గడువు ఇవ్వాలని కుటుంబ సభ్యులు ఫైనాన్స్ సిబ్బందిని వేడుకున్నప్పటికీ వారు ఏమాత్రం కనికరం చూపలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇదే సమయంలో లోన్‌కు షూరిటీగా ఉన్న వ్యక్తి ఇంట్లోకి ఫైనాన్స్ సిబ్బంది అక్రమంగా చొరబడ్డారని సమాచారం. ఆ వ్యక్తి ఇంట్లో లేని సమయంలో టీవీ, గ్యాస్ సిలిండర్, ఫర్నిచర్ తదితర గృహోపకరణాలను బలవంతంగా బయటకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారని స్థానికులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న కాలనీ వాసులు సంఘటనా స్థలానికి చేరుకుని అడ్డుకోవడంతో ఫైనాన్స్ సిబ్బంది దౌర్జన్యంగా ప్రవర్తించారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. లోన్ కడతామని పలుమార్లు ప్రాధేయపడినప్పటికీ ఫైనాన్స్ సిబ్బంది బెదిరింపులకు పాల్పడుతూ, బాధితుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే వ్యాఖ్యలు చేశారని బాధితులు వాపోయారు. "మీరు చనిపోతే ఇన్సూరెన్స్ వస్తే మాకు సరిపోతుంది" వంటి అమానుష వ్యాఖ్యలు చేసి మానసిక వేదనకు గురిచేశారని తెలిపారు. ఈ వ్యాఖ్యలు విన్న స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలు, బలహీన వర్గాలపై ఫైనాన్సర్ల ఈ తరహా అక్రమ ఆగడాలు సహించరాదని కాలనీ వాసులు పేర్కొన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా, చట్ట నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇళ్లలోకి చొరబడి సామాన్లు ఎత్తుకెళ్లడం నేరమని వారు స్పష్టం చేశారు. ఫైనాన్స్ సంస్థల వసూళ్లపై అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు బాధితులు సిద్ధమవుతుండగా, పిన్ కేర్ ఫైనాన్స్ సంస్థపై కేసు నమోదు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఫైనాన్సర్ల దౌర్జన్యాలపై ప్రభుత్వం, పోలీసులు తక్షణమే స్పందించి పేద ప్రజలకు రక్షణ కల్పించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**- కార్మికుల హక్కుల కోసం అందరూ ఏకం కావాలని సూచన**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయం వద్ద కేంద్ర ప్రభుత్వ కేంద్ర ప్రభుత్వ, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న చేపట్టే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి రాములు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం అచ్చంపేట మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్కు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు కార్యదర్శి రాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కార్మికుల హక్కుల కోసం అందరూ ఏకం కావాలని ఆయన కోరారు.

## డా.మంజులకు శుభాకాంక్షలు వేల్పుల రాజ్ కుమార్

మేకార్తి దినపత్రిక



దామెర మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ గా అందరికీ అందుబాటులో ఉంటూ, ఉత్తమమైన విధులు నిర్వహించిన మంజుల మేడంకి హనుమకొండలోని మేటర్నరీ(మిషన్) హాస్పిటల్‌లో ఆర్ ఎం ఓ (రెసిడెంట్స్ మెడికల్ ఆఫీసర్) గా పదోన్నతి పొంది,విధులు నిర్వహిస్తున్న మేడంనీ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, బొక్కే అందజేసి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి దామెర మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్.మేడం ఇంకా మరెన్నో ఉన్నతమైన పదవులు పొంది, ప్రజలకు మరింత సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అనుము స్వరూప రాములు

మేకార్తి దినపత్రిక



8వ కాలనీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్లో గౌరవనీయులైన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు గారు మరియు రామగుండం ఎమ్మెల్యే అయినటువంటి మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ గారు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మారెల్లి రాజిరెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ 17వ డివిజన్ అభ్యర్థినిగా అనుము స్వరూప రాములుకు అవకాశం ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈరోజు స్థానిక 8వ కాలనీ ఎన్సిఓ ఏ క్లబ్ లో నామినేషన్ సమర్పించడం జరిగింది. సంతోష్ నగర్ లోని చౌరస్తా నుండి ఎన్సిఓఏ క్లబ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ సాగంటి శంకర్ కొండగట్టు దేవస్థానం మాజీ డైరెక్టర్ జక్కుల దామోదర్ కిషన్ నాయక్ బీసీ అధ్యక్షులు మెరుగు రాజేశం లక్ష్మణరావు, ఊదరి నరేష్, లేగల వెంకటి, పాషా, ఈశ్వర్ నాయక్ శ్రావణ్ గౌడు కార్తీక్ రావుల శ్రావణ్, కోయల వంశీ, బచ్చలి సదానందం, రాజమౌళి, సందెవేళ గణేష్ అనిరుద్ అబ్దుల్ సమీర్ అబ్దుల్ కలాం గుజ్జుల ధనుష్ అష్రాఫ్ వినయ్ అక్షయ్ సందీప్ మామిడి శ్రీహరి అజయ్ అంజి మహిళా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## మన్ననూర్ ఆస్పత్రిలో మహాత్మా గాంధీ వర్ధంతి, లెప్రసీ డే...

**- ప్రతిజ్ఞ చేసిన గ్రామ సర్పంచ్, హాస్పిటల్స్ సిబ్బంది**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో సర్పంచ్ మంజుల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అదేవిధంగా కుష్ఠ వ్యాధి నివారణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ మంజుల, డాక్టర్లు సుధాకర్, జాన్సన్ ఆధ్వర్యంలో సిబ్బంది మరియు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కుష్ఠ వ్యాధి అంటువ్యాధి కాదని, అవగాహనతో దీనిని త్వరగా నివారించవచ్చునని డాక్టర్లు తెలిపారు. లక్షణాలు కనిపిస్తే వెంటనే చికిత్స పొందాలని డాక్టర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో వంగనూరు గ్రామ సర్పంచ్ మంజుల రాజారాం, డాక్టర్లు మరియు హాస్పిటల్ సిబ్బంది, గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జిల్లా బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా కొల్లి నాగేశ్వరరావుకు ఘన సత్కారం

మేకార్తి దినపత్రిక



ఎన్టీఆర్ జిల్లా బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులుగా నియమితులైన కొల్లి నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి కొల్లి నాగేశ్వరరావు శాలువాతో ఘనంగా సత్కరించి నూతన బాధ్యతలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు రైతుల సంక్షేమం వ్యవసాయాభివృద్ధి దిశగా కిసాన్ మోర్చా కీలక పాత్ర పోషించాలని కూటమి ప్రభుత్వంలో రైతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని ఆమె పేర్కొన్నారు సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో రైతులకు మరింత మేలు చేకూరేలా కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో నందిగామ మార్కెట్ యార్డ్ చైర్మన్ పిట్టల శ్రీదేవి వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాలా ప్రసాద్ కూటమి నేతలు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతాయి క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

**- శ్యాంపేట సీఐ రంజిత్ రావు**

మేకార్తి దినపత్రిక



జాతీయ రహదారిని ఆనుకొని గుడెపాడు క్రాస్ రోడ్ వద్ద ఎం ఎం మార్ట్ హోల్ సేల్ కిరాణం షాపులో నకిలీ వస్తువులు అమ్ముతున్నారని సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. శుక్రవారం ఆత్మకూరు మండలం గుడెప్పడు సెంటర్లో వద్ద గల ఎంఎం మార్ట్ షాపులో తనిఖీలు చేయగా 40 కిలోల నకిలీ టీ పౌడర్ ను స్వాధీనం చేసుకున్నామని ఫుడ్ సేఫ్టీ అధికారులు కృష్ణమూర్తి మౌనిక తెలిపారు. షాపు ఓనర్ పై కేసు నమోదు చేసినట్లు అలాగే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వస్తువులు కొనే ముందు వాటిని పరిశీలించి కొనుగోలు చేయాలని వారు సూచించారు. నకిలీ టీ పౌడర్ ను ఎలా గుర్తించాలి , డెమో చేసి చూపించారు. ఎవరైనా నకిలీ వస్తువులు అమ్మితే వారిని ఎట్టి పరిస్థితిలో వదిలిపెట్టమని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఫుడ్ సేఫ్టీ అధికారులు కృష్ణమూర్తి మౌనికలు హెచ్చరించారు. ఎమ్ ఎమ్ మార్ట్ లో ఉమ్మరంగా ఫుడ్ సేఫ్టీ అధికారులు పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీలలో శాయంపేట సిఐ రంజిత్ రావు, శాయంపేట ఎస్సై పరమేశ్వర్, దామెర ఎస్సై కొంక అశోక్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం వద్ద జెండాలు వద్దు

**- మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేత**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఎవరికి వారే రాజకీయ పార్టీల జెండాలు మరియు తోరణాలు కడుతున్నారని అంబేద్కర్ సంఘం నాయకులు మండిపడుతున్నారు. ఇకనైనా మార్పు తెచ్చుకొని అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఏ రాజకీయ పార్టీ జెండాలు, తోరణాలు కట్టొద్దని అంబేత్కర్ సంఘం నేతలు మున్సిపల్ కమిషనర్ మురళికి వినతి పత్రం అందజేశారు విగ్రహం వద్ద రాజకీయాలు చేయడం సరికాదని అంబేద్కర్ సంఘం నేత శ్రీశైలం మండిపడ్డారు. ఈ విషయంపై మున్సిపల్ కౌన్సిల్ వెంటనే తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహాన్ని రాజకీయ సంబంధమైన కార్యక్రమాలకు వాడుకోకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నేతలు పాతుకుల శ్రీశైలం,ఆనంద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలుపించాలి

మేకార్తి దినపత్రిక



ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించే సిపిఎం ను మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆదరించి సిపిఎం బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. శుక్రవారం పరకాల మున్సిపాలిటీ కార్యాలయంలో 2,13 వార్డులలో సిపిఎం అభ్యర్థులు బొచ్చు విజయ, బొచ్చు సుమలత నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడారు. పరకాల మునిసిపాలిటీ పరిధిలో ఉన్న సమస్యలను వెలుగులోకి తీసుకురావడం కోసం సిపిఎం వాడ వాడల సర్వేలు నిర్వహించిందని, వెలుగులోకి వచ్చిన సమస్యలను పరిష్కరించడం కోసం ఆందోళన, పోరాట కార్యక్రమాలు నిర్వహించిందని, సమస్యలను పరిష్కరించాలని ఎన్నోసార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తులు అందజేసిందని, ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన పోరాటాలు నిర్వహించే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే సమస్యల పరిష్కారం కోసం ప్రజల మధ్యన ఉండి అనునిత్యం పనిచేస్తారని, సిపిఎం పోటీ చేస్తున్న వార్డులో ప్రజలు ఆదరించి సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి. తిరుపతి, పరకాల పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్, నాయకులు మడికొండ ప్రశాంత్, ఈశ్వర్, రాజు, పూల, లు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట కాలనీ గ్రామ పెద్ద బర్ల దేవదాస్ ని పరామర్శించిన చెన్నారావుపేట గ్రామ సర్పంచ్,బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి.

మేకార్తి దినపత్రిక



చెన్నారావుపేట మండలం ఇటీవలే చెన్నారావుపేట కాలనీ గ్రామ పెద్ద బర్ల దేవదాస్ అనారోగ్యంతో చికిత్స చేపించుకొని ఇంటికి రావడం జరిగింది. పార్టీ నాయకత్వం ద్వారా విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి నేడు వారి ఇంటికి విచ్చేసి పరామర్శించి ఆరోగ్య విషయాలు తెలుసుకొని ధైర్యంగా ఉండి తగు సూచనలు పాటిస్తూ విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఇట్టి పరామర్శ కార్యక్రమంలో సొసైటీ మాజీ డైరెక్టర్ జెంగిలి రాజు,బర్ల అరుణ, గ్రామ బిఆర్ఎస్ నాయకులు నర్మెట సాంబయ్య, సాదు నర్సింగరావు,జెంగిలి ఏషోబు,పందిర్ల రాజేందర్, మందుల సాగర్ బారేపాక నవీన్,జెంగిలి రాజేష్,ఆకులపెల్లి సుదర్శన్,చాతల్ల సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## చేతి పంపు మురికి నీళ్లు వస్తుందని మరమ్మతులు

**- ఆరవ వార్డు సభ్యులు జాగర శ్రీనివాస్**

మేకార్తి దినపత్రిక



గంగాపూర్ గ్రామపంచాయతీలోని 6వ వాడలో చేతి పంపు మంచినీటి నీళ్లు మురికిగా వస్తున్నాయని వార్డ్ ప్రజలు 6వ వార్డు సభ్యులు జాగిరి శ్రీనివాస్ కి తెలుపగా ఇట్టి సమస్యను చేతి పంపు మెకానిక్ కు తోడుగా మనుషులు ఎవరు లేకపోవడం తో స్వయంగా 6వ వార్డు సభ్యులు జాగిరి శ్రీనివాస్, 7వ వార్డు సభ్యులు వడ్డె లక్ష్మి-బిక్కు, 8వ వార్డు సభ్యులు దుర్గం వెంకట్రాజేష్, 10వ వార్డు సభ్యులు ఇగురపు వినోద-సంజీవ్ గార్లు స్వయంగా పని చేసి మరియు తమ వంతు సహాయంగా జాగిరి సాయి, ఎగ్గే శేఖర్, లెక్కల రాజేంద్ర ప్రసాద్ లు పని చేసి అట్టి బోర్ ను మంచిగా చేపించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది ఈ సందర్భంగా 6,7వ వార్డుల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ గంగాపూర్ లిసర్పంచ్ వొలువోజు వెంకటేశం, ఉప సర్పంచ్ ఇస్తారి, 6వ వార్డు సభ్యులు జాగిరి శ్రీనివాస్, 7వ వార్డు సభ్యులు వడ్డె లక్ష్మి-బిక్కు, 8వ వార్డు సభ్యులు దుర్గం వెంకట్రాజేష్, 10వ వార్డు సభ్యులు ఇగురపు వినోద-సంజీవ్ కు ధన్యవాదములు తెలియచేశారు....

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన మల్యాల సర్పంచ్ బోట్ల జయప్రసాద్

మేకార్తి దినపత్రిక



జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ని శుక్రవారం మల్యాల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బొట్లు జయ-ప్రసాద్ మరియు వార్డు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పలు దీర్ఘకాలిక సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.? గ్రామంలో కోతుల సంఖ్య విపరీతంగా పెరిగిపోయిందని, ఇళ్లపైకి రావడం మరియు పంటలను ధ్వంసం చేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్‌కు వివరించారు.?వీధి కుక్కల సంచారం పెరిగిపోవడంతో చిన్న పిల్లలు, పాదచారులు భయాందోళనకు గురవుతున్నారని, వాటిని నియంత్రించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.? వీటితో పాటు గ్రామంలోని ఇతర మౌలిక సదుపాయాల కల్పన మరియు పెండింగ్‌లో ఉన్న పనుల గురించి వార్డు సభ్యులు కలెక్టర్‌తో చర్చించారు.?సర్పంచ్ మరియు వార్డు సభ్యులు విన్నవించిన సమస్యలపై కలెక్టర్ సత్యప్రసాద్ సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్యాల గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# శాంతమ్మ జ్ఞాపకార్థం నూతన షెడ్డు భూమి పూజ

మేకార్తి దినపత్రిక



చందర్లపాడు మండలం కోనాయపాలెం గ్రామంలో గ్రామంలోని సిఎస్ఐ చర్చి ఆవరణలో పలు శుభకార్యక్రమాల నిర్వహణ నిమిత్తం నందిగామ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు మార్కాపుడి వరకుమార్ తల్లి శాంతమ్మ జ్ఞాపకార్థంగా నూతన షెడ్డు నిర్మాణానికి భూమి పూజ (శంకుస్థాపన) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ గ్రామాల్లో సామాజిక ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఉపయోగపడే మౌలిక వసతుల అభివృద్ధి ఎంతో అవసరమని ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు శాంతమ్మ సేవాభావాన్ని స్మరించుకుంటూ ఆమె జ్ఞాపకార్థం చేపట్టిన ఈ షెడ్డు నిర్మాణం గ్రామ ప్రజలకు శాశ్వతంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ వాసిరెడ్డి ప్రసాద్ కూటమి నేతలు ప్రజాప్రతినిధులు చర్చి ప్రతినిధులు గ్రామ పెద్దలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# ప్రజల వద్దకే పాలన సమస్య మీది పరిష్కారం మాది

- గని ఆత్కూరు ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

మేకార్తి దినపత్రిక



పెన్షన్లు ఇళ్ల స్థలాల సమస్యలపై హామీ ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం గని ఆత్కూరు గ్రామంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు ప్రజల నుంచి నేరుగా సమస్యలను విని వారి వినతి పత్రాలను నేరుగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్వీకరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన అనే స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది సమస్య ప్రజలదైతే పరిష్కారం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు గ్రామంలో కొత్త పెన్షన్ల మంజూరుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు అలాగే గ్రామంలో నెలకొన్న ఇళ్ల స్థలాల సమస్య తన దృష్టికి వచ్చిందని దీనిపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు కూటమి ప్రభుత్వంలో సమస్య ఉన్న చోటకే ప్రజా ప్రతినిధులు అధికారులు చేరుకుని నేరుగా పాలన అందిస్తారు అని ఆమె స్పష్టం చేశారు ప్రజా దర్బార్ ద్వారా ప్రజలకు పాలన మరింత దగ్గరైందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గ్రామ ఎంపిటిసి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ మార్కెట్ కమిటీల రాష్ట్ర ఉపాధ్యక్షులు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు కూటమి నేతలు వివిధ శాఖల అధికారులు స్థానికులు పెద్ద ఎత్తున ప్రజానీకం పాల్గొన్నారు

# నమస్తే ఇందూర్ క్యాలెండర్ ఆవిష్కరించిన పెనుబల్లి రూరల్ సి ఐ ముత్తిలింగం

మేకార్తి దినపత్రిక



పెనుబల్లి మండలం లోని పోలీస్ స్టేషన్ నందు నమస్తే ఇందూర్ క్యాలెండర్ ఆవిష్కరించిన పెనుబల్లి రూరల్ సీఐ ముత్తిలింగం ఈ ఆవిష్కరణలో పెనుబల్లి మండల నమస్తే ఇందూర్ వార్త రిపోర్టర్ మహేశ్వర్ రెడ్డి మరియు సత్తుపల్లి నమస్తే ఇందూర్ వార్త రిపోర్టర్ రవీందర్ పాల్గొన్నారు

# ఆకాంక్షిత బ్లాక్ సూచికలలో నూరు శాతం ఫలితాలను సాధించాలి

- పెనుగంచిప్రోలును ఆదర్శ మండలంగా నిలుపుద్దాం
- జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ

మేకార్తి దినపత్రిక

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పెనుగంచిప్రోలు ఆకాంక్షిత మండలం ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడంలో అధికారుల సమిష్టి కృషి అవసరమని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు పెనుగంచిప్రోలు మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ముఖ్య అతిధిగా హాజరై ఆకాంక్షిత బ్లాక్ ల సూచికల అభివృద్ధిని పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్పైన్ బ్లాక్లుగా ఉన్న ఇబ్రహీంపట్నం పెనుగంచిప్రోలు పనితీరు గతం కంటే ఎంతో మెరుగుపడిందన్నారు రెండు మండలాలలో గర్భిణీల రిజిస్ట్రేషన్-వైద్య సేవలు హైపర్ టెన్షన్ స్క్రీనింగ్ డయాబెటిస్ స్క్రీనింగ్ గర్భిణీలకు పోషకాహారం భూసార పరీక్ష కార్డుల జారీ స్వయం సహాయక సంఘాల రివాల్వింగ్ ఫండ్ వంటి సూచకలల్లో 100 శాతం ఫలితాలు సాధించి నీతి ఆయోగ్ నుండి బంగారు పతకాలను సాధించడం అభినందనీయమన్నారు సబ్కీ సాథ్ సబీకా వికాస్ సబీకా విశ్వాస్ సబీకా ప్రయాస్ మంత్రంతో గౌరవ ప్రధానమంత్రి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషిచేస్తున్నారన్నారు గర్భిణీల రిజిస్ట్రేషన్- వైద్య సేవలు హైపర్ టెన్షన్ స్క్రీనింగ్ డయాబెటిస్ స్క్రీనింగ్ గర్భిణీలకు పోషకాహారం భూసార పరీక్ష కార్డుల జారీ స్వయం సహాయక సంఘాల రివాల్వింగ్ ఫండ్ సూచికల్లో మండలాని ముందు ఉంచడంలో అధికారుల మధ్య సమన్వయం నిబద్ధతకు కారణమన్నారు వికసిత్ భారత్ ఏ 2047 దిశగా చేస్తున్న కృషిలో ప్రారంభించిన ఆకాంక్షిత జిల్లాలు ఆకాంక్షిత బ్లాకుల కార్యక్రమాలు విజయవంతమవుతున్నాయన్నారు స్వదేశీ వస్తువులను ప్రోత్సహిద్దామని మహిళలు తయారు చేస్తున్న ద్వాకా ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయం కల్పించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు ప్రతి మండలంలోనూ కామన్ ఫెసిలిటీ సెంటర్ (సీఎఫ్సీ) ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆరు సంవత్సరాల లోపు పిల్లలు తప్పనిసరిగా ఉండాలని అప్పుడే వారికి బలవర్ధకమైన పోషకాహారం



అందుతుందని ఈ విషయంలో తల్లిదండ్రులు ముందుకు రావాలని సూచించారు ఆరోగ్యం పోషణ విద్య వ్యవసాయం-అనుబంధ రంగాలు ప్రాథమిక మౌలిక వసతులు సామాజిక అభివృద్ధికి సంబంధిత శాఖల సమష్టి కృషి ఎంతో అవసరమన్నారు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో పీఎం సూర్య ఘర్ సోలార్ ను ఏర్పాటు చేసి గ్రీన్ పంచాయతీలుగా చేయాలన్న లక్ష్యంతో తాను పనిచేస్తున్నానని ఇందుకు అందరూ సహకరించాలని కోరారు సోలార్ వలన పర్యావరణం పరిరక్షణతో పాటు విద్యుత్ ఖర్చు చాలా తగ్గుతుందన్నారు జిల్లా కలక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆకాంక్షిత జిల్లాలు ఆకాంక్షిత బ్లాకుల కార్యక్రమం విజయవంతమైందనడానికి జిల్లా కలెక్టర్ నిరంతర పర్యవేక్షణకు నిదర్శనం అన్నారు పెనుగంచి ప్రోలు మండలం ఆకాంక్షిస్తా బ్లాక్ గా పూర్తిస్థాయిలో రూపుదిదెందుకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వం పోషకాహారం అందిస్తుందని వీటిని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆరు సంవత్సరాల వరకు చదివిన పిల్లలు శక్తివంతులుగా ఉంటారని పేర్కొన్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విమాత్రా కార్యక్రమాలను ఎప్పటికప్పుడు చేసుకుంటూ వెళు తున్నారని ముఖ్యమంత్రిని మనమంతా ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి వైపు ప్రయాణం చేయాలని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ పిలుపునిచ్చారు కార్యక్రమంలో నందిగామ ఆర్డివో కె. బాలకృష్ణ తహశీల్దార్ శాంతిలక్ష్మీ, ఎంపిడివో జి. శ్రీను ఐసీడీఎస్ పీడీ షేక్ రుక్సానా సుల్తానా బేగం జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి జిల్లా పశుసంవతర్ధక శాఖ హనుమంతరావు స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులు అర్పించిన....

- మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్...

మేకార్తి దినపత్రిక



మనిషి విజయం సాధించేవరకు సాధన చేస్తూనే ఉండాలని, సత్యాగ్రహమే తన ఆయుధమని, అహింస పరమోధర్మమని, విజయం సాధించే వరకు కఠినమైన సాధన చేస్తూనే ఉండాలని ఇవి మహాత్ముని బోధనలని.... బృహత్ నగర పరిధిలోని జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ తెలిపారు. జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా జవహర్ నగర్ పరిధిలోని పాపయ్య నగర్ కాలనీలో గాంధీ విగ్రహానికి మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ శుక్రవారం పూలమాలలు వేసి వందనం సమర్పించి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్రం సంపాదించి పెట్టిన అగ్ర గన్యులలో మహాత్మా గాంధీ ముందు వరసలో ఉన్నారన్నారు. ప్రజలు అతన్ని మహాత్ముడని జాతిపిత అని గౌరవిస్తారు అన్నారు .సత్యము అహింస గాంధీజీ నమ్మే సిద్ధాంతాలని అవే సహాయ నిరాకరణ, సత్యాగ్రహం, అతని ఆయుధాలు అన్నారు. కొళాయి కట్టి చేత కర్ర బట్టి నూలు వడికి మురికి వాడలను శుభ్రం చేసి అందరము ఒక్కటే అని చాటి చెప్పిన మహా వ్యక్తి అని తెలిపారు. అహింసా విధానంలో కోట్లాదిమంది ప్రజలను ఒక్కతాటిపై నడిపి స్వాతంత్రం సంపాదించి పెట్టిన ధీరుడు అన్నారు. గాంధీజీ సిద్ధాంతాలలో మహిళా సాధికారికత గ్రామ స్వరాజ్యం పేదరిక నిర్మూలన వంటి అనేక ఆశయాలను నిజం చేయడానికి జవహర్ నగర్ లోని ప్రజలందరూ కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలు ముదిరాజ్, భారతి, మల్లేష్, మోహన్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, విజయ్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖాదర్ పేట లక్కమారి కాపు కుల సంఘం ఎన్నిక

మేకార్తి దినపత్రిక



చెన్నారావుపేట మండలం ఖాదర్ పేట గ్రామంలో శుక్రవారం లక్కమారీకాపు కుల సంఘం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఎరుకల రాజు కుమార్ ఉపాధ్యక్షులుగా కొనుకటి రాజు ప్రధాన కార్యదర్శిగా కూస రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యవర్గ సభ్యులుగా గూడ కుమార్ స్వామి,కూస శ్రీను,రాజు,మధు, కరుణాకర్,పెంతల రాజు,పెండ్లి కొమురెల్లి,మేడిద అశోక్,ముస్కు రాము,లక్ష్మణ్, ఎన్నిక కాబడినారు.ఇట్టి ఎన్నికల్లో కుల పెద్దమనిషి కూస కుమారస్వామి, మండల అధ్యక్షులు కూస వెంకట్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పెండ్లి కుమారస్వామి,కుల పెద్దలు కూస రాజయ్య, పెండ్లి మల్లయ్య, గూడ రాజిరెడ్డి,మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి, రాజకీయ నాయకులు పెండ్లి రాజేందర్,గూడ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన నమస్తే ఇందూర్ 2026 క్యాలెండర్, ను ఆవిష్కరించిన వి . యం బంజర సిఐ ముతు లింగం

మేకార్తి దినపత్రిక్ ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం పోలీస్ స్టేషన్లో సీఐ ముతూ లింగం ఆధ్వర్యంలో నమస్తే ఇందూర్ దినపత్రిక 2026 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో నమస్తే ఇందూర్ కల్లూరు ప్రతినిధి కొప్పుల గౌతమ్ పెనుబల్లి మండల ప్రతినిధి మహేశ్వర్ రెడ్డిలతోపాటు ఆర్సీ రిపోర్టర్ నమస్తే ఇందూర్ కొప్పుల రవీందర్ రావు లు పాల్గొన్నారు

# కలెక్టర్ లక్ష్మీ శ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్. కె. కృష్ణమోహన్

మేకార్తి దినపత్రిక



విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలో ఎన్టీఆర్ జిల్లా నందిగామ ఏరియా హాస్పిటల్ కు సంబంధించిన ఆయుర్వేదిక్ డాక్టర్. కె. కృష్ణమోహన్ కి బెస్ట్ మెడికల్ ఆఫీసర్ (ఆయుర్వేదిక్) యన్టీఆర్ జిల్ల కలెక్టర్ లక్ష్మీ శ మరియు సి.పి.రాజశేఖర్ బాబు చేతులమీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా అభినందనలు తెలియజేసిన నందిగామ ఏరియా హాస్పిటల్ ఛైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు మరియు మెడికల్ సూపరింటెండెంట్ సత్యనారాయణ

# సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి . ప్రజా సమస్యలపై పోరాడే వారికీ పట్టం కట్టండి .

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్ పిలుపు

మేకార్తి దినపత్రిక



ఆసిఫాబాద్ పురపాలక ఎన్నికల్లో సందీప్ నగర్ 10 వ వార్డు నుండీ పోటీ చేస్తున్నది, ప్రజాసమస్యలపై నిత్యం పోరాడే అభ్యర్థులను నిలబెట్టాము .వారినీ గెలిపించే ప్రశ్నించే గొంతులను ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పాలక వర్గంలోకి లోకి పంపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు . లౌకిక భారత రాజ్యాంగ పరిరక్షణ ,ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం ప్రజల ముందున్న తక్షణ కర్తవ్యం అన్నారు . అభ్యర్థి జాడి, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గొడిసెల కార్తీక్, సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి దుర్గం నిఖిల్ , నాయకులు వడ్లూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు .

# మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి ఆశీస్సులతో ఆందోల్ ఆడపడుచు త్రిశమ్మ ఆశీర్వాదంతో మున్సిపల్ 15వ అభ్యర్థిగా నామినేషన్ వేసిన మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు

మేకార్తి దినపత్రిక



ఆందోల్ జోగిపేట మున్సిపల్ లోని 15వ వార్డులో ఈరోజు 30-01-26 రోజున గౌరవ తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనరసింహ గారి ఆశీసులతో ఆందోల్ నియోజకవర్గం ఆడపడుచు మా త్రిషమ్మ ఆశీసులతో ఆందోల్ జోగిపేట మున్సిపల్ 15 వ వార్డు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థిగా ఈరోజు వార్డు ప్రజల ఆశీసులతో ప్రతి గడప గడప ఓటరు ఆడపడుచుల అన్న తమ్ముళ్ల ఆశీర్వచనలతో నామినేషన్ వేయడం జరిగింది వాడు ప్రజలు ఆశీర్వదించి నన్ను గెలిపించుకొని నా వాడు అభివృద్ధి కోసం కృషి చేస్తా అని చిట్టిబాబు అన్నారు ఇక్కడే ఎవరికి ఏ కష్టం వచ్చినా ముందుండి చూసుకుంటానని చిట్టిబాబు అన్నారు తాను గెలిచిన రెండు నుంచి మూడు నెలల్లోపు మోరీలు కానీ సిసి రోడ్లు గాని మురికి కాలువలు గాని తాగునీరు ఇబ్బంది తీరుస్తానని నా వాడు ప్రజలకు కార్యకర్తలకు తెలియజేస్తున్నాను చిట్టి బాబు తన ఇంటి వద్ద నుండి డోలు సప్పులతో డీజే తో వస్తుంటే రోడ్డుపై ఉన్న జనమంతా పూలు జల్లుతూ బ్రహ్మ రథం పట్టారు ఇలాంటి నాయకుడు 15వ వాడికి రావడం మా అదృష్టమని కాలనీవాసులు అనుకుంటున్నారు

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com